REGD. NO. M. 3152 | వెల 3 అణాలు | ESTD. 1930

# జమీన్ రైతు

సంపుటి — 23
సంచిక — 44
★
2—11—51
శుక్రవారం

గౌరవ ఎడిటరు: నెల్లూరు వెంకట్రామానాయుడు. ★ నెల్లూరు ★ సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

# ప్రజాపార్టీలు కుండ బ్రద్దలు కొట్టుకున్నాయి!

ఆంధ్రలో రంగా, ప్రకాశంగారల ప్రజాపార్టీలు రెండు వేర్వేరు కుంపట్లు పెట్టుకొని యెవరికివారు వేరుగా యెలెక్షన్ సన్నాహాలు చేసుకుంటున్నారు. రెండు పార్టీలకూ ప్రధాన ఆశయాలలో విభేదాలున్నాయని ప్రకాశంగారు ప్రకటన గావించటమేగాక, సామరస్య ప్రయత్నాలను హేళన చేశారు. ఐనప్పటికిన్నీ రెచ్చిపోక రంగావర్గం రాజకీయ విజ్ఞతతో అభ్యుదయ శక్తుల సమైక్యతనే వాంఛిస్తూ ప్రకటన చేసింది.

"శ్రీ రంగా గారితో ఎన్నికలలో కలిసి పని చేసేందుకు ఎట్టి యేర్పాటుచేసుకోలేదు... ఆశయాలలోను, లక్ష్యాలలోను విభేదాలు గల శ్రీ రంగా పార్టీతో మా పార్టీకి ఎన్నడూ పొత్తు కుదరదు. రంగా పార్టీకి, ప్రజాపార్టీకి సమాన ఆశయాలేవీలేవు. ఈ ఉభయపార్టీలకు సమానమైన అభ్యర్థులను నిర్ణయించుటకు యేమెన్నడూ ఒప్పుకోలేదు" అని శ్రీ ప్రకాశం పంతులుగారు గత 26 (శుక్రవారం) ఒక పత్రికా ప్రకటనతో కుండ బ్రద్దలుకొట్టారు.

కృష్ణాయమునలకాలె ఒక్క తాటికింద నిల్చి 'మాయాజాలం'లో (రంగాగారి పదం) పడిపోయి, బయటకు వచ్చిన రంగా ప్రకాశం గారలిద్దరు, ప్రజాపార్టీ నిర్మాణకాలంలో బందరు సముద్రతరంగాల సాక్షిగా మంగిన పూడిలో ఏప్రియల్ 29 తేదిన అనుకున్న మాటప్రకారం, 'ఏనియోజకవర్గంలోని ప్రజాసేవకులు ఆ నియోజకవర్గంలో స్థానికంగా సమావేశమై, తమ అభ్యర్థిని ఎన్నుకోవాలనీ, ఆతన్నే అభ్యర్థిగా గుర్తించాలనే' సరతులు లోబడి ఉభయపార్టీలమధ్య రంగాగారు రాజీమార్గం సూచించటమూ, దానికి వర్కింగ్ కమిటీలో వుంటున్న ప్రకాశంగారు మొదట్లో కలుపూపటమూకూడ జరిగిందట.

చేశారే!

కావున రంగాగారి రాజకీయ చెలిమి విరసనకు ఆశయ విభేదాలు మూలకారణంగాదని, సీటుకే అందని "స్వంతకారణాలే" మూలమని విశ్వసించవచ్చును.

ఎంతగా అవమానించబడినా రంగా పార్టీ

రంగాగారి కౌగలింపు – ప్రకాశంగారి యీసడింపు




ఏరుదాటి తెప్ప తగలబెట్టేరకమని మా వ్యాఖ్య—

అంటారు.

ప్రకాశంగారు ప్రోత్సహించిన ఆశయ విభేదాలేమిటి? కంట్రోళ్ళు - రైతు, కూలీలకు

యులు ప్రకాశంగారిపట్ల గౌరవాన్ని ప్రదర్శిస్తూనే, యింకా సామరస్యంకొరకే ఆలోచిస్తూ కార్యదక్షతతోపాటు రాజకీయ విజ్ఞతను కూడ ప్రకటించారు.

ప్రకాశంగారికి ముఖ్యులు అయినటువంటి "బాధ్యతగలవ్యక్తులు రంగాగారితోనూ, మా పార్టీ కార్యదర్శులతోనూ అనేకసార్లు జరిపిన సంప్రదింపులు, చేసిన సూచనలు పర్యవసానం గానే గౌరవప్రదమైన సామరస్యానికి మా పార్టీ సంసిద్ధతను ప్రకటించింది. తమ పార్టీ పెద్దలు సాగించిన సామరస్య ప్రయత్నాలను గమనించకుండా, పంతులుగారి ప్రకటన చేయటమేగాక, తమపక్షంలో తమ సేవ ప్రతిష్టలను రంగాగారు, వారి అనుయాయులు ఉపయోగించుకోవటానికి ప్రయత్నించారనే దుర్భుద్ధిని కలిగిస్తున్నారు" అని రంగాగారి కృషికారా ప్రజాపార్టీ కార్యవర్గము యదార్థమును బయటపెట్టుతూ తెలిపి వంక "ప్రకాశంగారి ప్రకటన అభివృద్ధి నిరోధక శక్తుల బలపరచుటకే వుపయోగపడగలదని" హెచ్చరించుటద్వారా రంగా - ప్రకాశం అభ్యుదయ శక్తుల ఐక్యతకు పాటుపడిరి!

ఐనా తమ సన్నాహాలుకూడ తాను పూర్తి చేసుకొని వుండటం ఉచితమని రంగాపార్టీ వారు అభ్యర్థుల కింద నిర్ణయానికి ఒక సప్త

## ఆశయాలలో ప్రకాశంగారికి రంగాగారితో విభేదాలట!

కాని తేలం ఏమైపోయినా సరే, రంగాగారితో రాజీకూడదని గిల్లికజ్జాలు పెట్టే ఒక దుష్టచతుష్టయం ప్రకాశంగారి చుట్టూచేరి, అతేపనిగా ఆయన చెవిలో రంగా వ్యతిరేకతనేగాక, స్వకుల ప్రాబల్యాభక్తిని కూడ నూరిపోసి, ఆయన మనసు విరగగొట్టుటలో విజయులయ్యారు.

వర్కింగ్ కమిటీలో వుంటూండగా, పరామర్శించుటకు వెళ్లిన రంగాగారికి ప్రకాశంగారిని చూసే అవకాశంలేదని త్రిప్పిగొట్టించిన దుష్టచతుష్టయ ప్రభావం ప్రకాశంగారిపై యింతింతగాదు.

తత్ఫలితమే, రంగాగారితో యెందుకూ పొందుకుదరదనీ, ఆశయాలలోనే ఉభయులకు విభేదాలున్నాయని శ్రీ ప్రకాశంగారి ప్రకటన.

వర్తకవాయకంగా పరిణమించిన కంట్రోళ్లు సంపూర్ణంగా తొలగించాలని రంగాగారంటున్నారు. దీన్ని ప్రకాశంగారు వ్యతిరేకిస్తారు!

భూమి సంస్కరణ యిత్యాదుల విషయంలోనూ రంగాగారితో ఏకీభవిస్తున్నారు! కాని ఆశయ విభేదాలే శ్రీ ప్రకాశంగారి రాజకీయ స్నేహ, వైరుధ్యాలకు కారణమగుచో, ఎందుకా పొసగంలేని సమ్మేళనస్థ పార్టీతో ప్రకాశంగారిపార్టీ యెలా 'రాజకీయసంధి' కుదుర్చుకోగలుగుతున్నది? కమ్యూనిస్టు అభ్యర్థులకనుకూలంగా ప్రకాశం పార్టీ తన అభ్యర్థులను కొన్నిచోట్ల ఉపసంహరించుకుంటున్నదిగదా!

కాంగ్రెస్ ఆశయాలు, ఆదర్శాలలో ప్రకాశం పార్టీ యెక్కడ భేదపుతున్నది? కాంగ్రెస్ ఆశయాలే తమ ఆశయాలని కృపలానీ స్పష్టం

వాకాటి వీరారెడ్డి ధర్మశాల

26 తేది రిజిష్టరైనది

పై ధర్మశాలకు కానుకగా ఇచ్చివేసిన బిల్డింగ్ సహా: సుమారు 1½ యకరా ప్రదేశమును గత 26—10—51 తేదిన, నెల్లూరు యిసాయి సంఘ అధ్యక్షులు శ్రీ పి. ఆర్. కె. సుబ్రహ్మణ్యంశెట్టిగారు, వాకాటి వీరారెడ్డి ధర్మశాల సంఘాధ్యక్షులగు డాక్టర్ శ్రీ యం. ఆర్. గురుస్వామి మొదలియార్ గారి పేరట రిజిష్టరుచేసిరి.

విక్రయమొత్తం రు 84500— 0—0 లు
స్టాంపుపత్రములు 6760— 0—0
రిజిస్ట్రరు, ఫీజు వగైరా 341—12—0

బిల్డింగ్, కమిటీవారి స్వాధీనమైనది. యిక ప్రవేశించి మరామత్తులు వగైరా కార్యక్రమము సాగించవలసి యున్నది. వివరములు ముందు.

అబ్బ! వీరారెడ్డి ధన్యజీవియయ్యా!!

## రంగావర్గం ఉదాత్త వైఖరి: రాజీకి తుది యత్నం?

సర్వ సెలెక్షన్ కమిటీనికూడ నియమించింది.

ప్రకాశంపార్టీవారు యింతవరకు 99 స్థానాలకు అభ్యర్థులను నిర్ణయించారు. వారు నిర్ణయించిన అభ్యర్థులలోనూ యెవరెవరు ముఖ్యంగా కావలసినవారు అనేకులున్నారు. ఈ సన్నివర్త్యం చివరి క్షణంలోనైనా యిరువురి మధ్య సామరస్యసాధనకు తోడ్పడుతుందేమో చూడాలి. ఏమైనాగానీ మళ్ళీ ఒక ప్రయత్నం. ఘట్టి ప్రయత్నం చేసి చూడాలని యం. కె. వి. రెడ్డి ప్రభృతులు భావిస్తున్నారు. పర్యవసానం యేమవుతుందో చూడాలి.

జీవాంజన్

తలనొప్పి. రొమ్మునొప్పి. ఒళ్లునొప్పులు. వాతనొప్పులు. కీళ్ళనొప్పులు, బెణుకులు, గొంతురాపు, దగ్గులకు అమోఘమైనది.
అన్ని అంగళ్ళలో దొరకును.

# ఇష్టాగోష్ఠి

క్రోలనార్

దేవుడు గాలి, నీరు, వెలుగు ... మను ష్యులందరకు తరతమ భేదంలేకుండా, ఎలా సమానంగా యిచ్చాడో... అట్లాగే దేవుని సృష్టియైన భూమినికూడా అందరకు సమానంగానే యిచ్చాడు! ధనవంతుడు, నిర్ధనుడు, పేదా బిక్కా అనే భేదంలేకుండా, అందరికీ భూమి మీద హక్కున్నది! ఈ భూమి కొందరు వ్యక్తులకుత్తే సొత్తుగాదు. అను యీ గాంధేయ సత్యాన్నే : నోవాఖాళీలో చాటుగున్నాడు.

గాంధీజీ యీ భూమి అంతా గోపాలునిది. అంతేగాని యిదినాది అని యెవ్వరూ గిరలు గీచుకుని కూర్చోటానికి వీలులేదు అన్నాడు. గోపాలుడు అంటే గాంధీజీ దృష్టిలో సమాజం! అంటే భూమిపై హక్కు సంఘానిదే గాని, వ్యక్తులదిగాదు అని గాంధీజీ తాత్పర్యం!

ఈ పరిధానసూత్రాన్ని కాంగ్రెస్ కూడా ఆమోదించింది! అందువల్లనే భూ సంస్కరణలు పరిశీలనపెట్టవూనుకున్నది. తన యెలెక్షన్ మ్యానిఫెస్టోలో భూ సంస్కరణలకు కాంగ్రెస్ ప్రాధాన్యతనిచ్చింది!

ఆ మధ్య ఒక సభలో మాట్లాడుతూ, ఆసియా దేశాలలో భూమి సమస్యే పరిధాన సమస్య. భూమిలేనివారి భూదాహాన్ని తీర్చి, భూసంపద సక్రమంగా పంపిణీఅయితే, ఆసియాలోని పరిధానసమస్య పరిష్కరింపబడి నట్లవుతుందని అన్నారు నెహ్రూజీ.

భూ సంస్కరణల విషయంలో, ప్రాధాన్యతను గుర్తించినవ్యక్తి కాంగ్రెస్ అధ్యక్షుడుమాత్రమే గాక, భారత ప్రధానికూడ కావటంతో, యిక మన భూమి సమస్య తప్పక పరిష్కృతమవుతుందని ఆశించవచ్చు. భూమిసమస్యా పరిష్కారమార్గం కమ్యూనిస్టుల గుత్తగాదు. కామే భూమిని పంచియిచ్చే మొనగాళ్లయినట్లు, యితరులు కానట్లూ చెప్పకోటానికి వీలులేదిక

ఐతే కమ్యూనిస్టుల మార్గానికి, కాంగ్రెస్ మార్గానికి ఒక తేడావుంది. చైనాలోవలె, భూమిసమస్యపేరుతో రాజకీయ ప్రత్యర్థుల పట్ల ఒకరకమైన విధానము పాటించవలసిన

# భూసంస్కరణాలపేరుతో రాజకీయ ప్రత్యర్థుల పీక నొక్కటమా?

రాయుళ్ళపట్ల వేరొక విధానము అనుసరించలేదు కాంగ్రెస్! ఐతే అనుసరించినట్లయితే, ఈనాటి కమ్యూనిస్టుల వాలాలు, యిళ్ళు, వాకిళ్ళు, అన్నీ లేక, దిక్కు లేక పరమైపొయ్యేవి! కానీ కాంగ్రెస్ అంతటి పాపానికొడిగట్టలేదు! రాజకీయ కక్షల ఆధారంగా భూసమస్యా పరిష్కారానికి గడంగక, ఎలాంగుదయే నచ్చే సర్వసమ్మతమగు న్యాయమార్గాన్నే అనుసరిస్తుంది. అందువల్లనే కాస్త కాలహరణమవుతుంటుంది! అంతేగానీ, కాంగ్రెస్‌కుట భూసంస్కరణలు యిష్టంలేదనీ, జమీందార్ల పెత్తనానికే కాంగ్రెస్ కట్టుబడిందనీ పెద్దపెద్ద పదజాలంతో మోసపుచేయుటం చవుకబారు ప్రచారతంత్రం అనిపించుకుంటుంది!

కాంగ్రెస్ యెన్ని కల ప్రణాళికకన్నా కమ్యూనిస్టుల ప్రణాళిక యేమి మిన్నో చెప్పమనండి చూదాం!

పత్రికలు వార్తలు చూపే విషయం పై యిప్పుడు కమ్యూనిస్టులు పట్టుపట్టారు! ఇదే ఇది కేపిటలిజంతో కమ్యూనిస్టుల రాజీ అనవచ్చునా? లేక అది సమయోచిత విధానమంటారా? సమయోచితమేం అనుకునే ఆ సమయోచితము లేది ఒక్క కమ్యూనిస్టులకే గాదు. ఎంతటివారికైనా వుంటుందని తెలుసుకుంటే, యీ నాట్లెర్ర్యాన్ని కాంగ్రెస్ చెప్పేదంతా యేల చేయలేక పోయిందో తెలుస్తుంది!

అంతేగాని కమ్యూనిస్టుల ప్రచారానికి మోసపోతే, కొంపలుపోవూ?

* * *

కమ్యూనిస్టులు వల్లపల్లిరాజా పంకక్రిందకు దూరుతున్నారు అనే సరికి చిఱ్ఱుపెత్తింది సోవియట్ మానసపుత్రులకు! అదంతా కట్టుకథగాని వేరే యేమీలేదని లోకానికి చెప్పకోటానికి మహాప్రయత్నంచేశారు! కాని వల్లపల్లి రాజాతో మంతనాలు జరుపలేదని గుండెమీద చెయ్యివేసుకొని దేవునిసాక్షిగా చెప్పమనండి కృష్ణా కమ్యూనిస్టు నాయకుడు కామ్రేడ్ కడియాలను? అది గాదు - దేవుడులేడనేవారికి "దేవుడిసాక్షి"గా ఒట్టుపెట్టుకోవడం లెక్కలోనిది గాదుగా? మరచా అపర కమ్యూనిస్టు దేవర ఆ స్టాలిన్ సాక్షిగా ప్రమాణంచేసి చెప్పమనండి రాజీప్రయత్నం జరపలేదని, రంగు బయటపడుతుంది?



కామినియా నూనె (రిజిష్టర్డు)

శిరోజములకు - మెదడుకు అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె

వెంట్రుకలు రాలిపోవుటను నివారించును - తలను - మెదడును చల్లబరచి - వెంట్రుకల మెరుపును గట్టిపరచును - శిరోజములకు అందమును - కాంతిని కలిగించి సువాసన పరిమళము కలిగి మనసునకు సౌఖ్యమొసంగి తృప్తికరమును.



ఓటో దిల్ బహార్ [రిజిష్టర్డు]

ఆకర్షణీయమును ప్రజాను రంజకము ఈవాసనద్రవ్యమును వాడుకొని మీరు మీ సహవాసుల ఆనందము నొందుడు.

సువాసన కొనసాగుచుండు అసమాన ఖ్యాతిని చిర కాలమునుండి గడించియున్న యీవాసనద్రవ్యమును కొన్నిచుక్కలు మీ చేతుల లేదా దుస్తులపై చల్లుకొనినచో చుట్టు ప్రక్కలనెల్ల ఘుమఘుమ మనోహరవాసన వెదజల్లును.

శుభ్రమైన, అత్యుత్తమమైన నబ్బులు.

AGTS:-Anglo-Indian Drug & Chemical Co., BOMBAY.

### జమీందారుల స్వాధీనం

సుమారు 727 జమీందారులు, 1518 ఇనాం యెస్టేట్లను స్వాధీనపరుచుకున్నది. వీటిలో జమీందారుల 1669 గ్రామాలు మైళ్లు విస్తీర్ణంగల భూమిని వదిలివేసింది. అన్ని ఎస్టేట్లకు కలిపి నష్టపరిహారం సుమారు 10 కోట్లు చెల్లించవలసి వుంది. 1947 లో [illegible] ప్రభుత్వం [illegible] లేదా?

కంగా ప్రగతిగామి అంటే అనుకోవటం — [illegible] దశం కల్పించటమే అభ్యుదయ పరిష్కారం కమ్యూనిస్టు పరిభాషలో! అదే అభ్యుదయమైతే, బాబూ ఒకనమస్కారం!

మీ అభ్యుదయమూ వద్దు — మీరూ వద్దు — మాపాటికిమమ్ము బ్రతకనీయండి ప్రశాంతంగా!

* * *

తెలంగాణాలో కమ్యూనిస్టులు తమ దౌర్జన్య పోరాటాన్ని విరమించారని బొంబాయినుండి ఒక ప్రకటనచేశారు మలబార్ గోపాలన్!

ఈ పెద్దమనిషే, నెలరోజుల కిందట బెజవాడలో మాట్లాడుతూ తెలంగాణా పోరాటం కమ్యూనిస్టులకే గాదుగా. దాని విరమించ వీలుకాదని అన్నారు! నెలరోజులకే ఇంతటి పరిష్కారమయి నేపాటలు మార్చుకోగల మహామనీషులు, తలకాయలు మార్చుకోవటానికి యెంతకాలము గావాలి? యెంత్లా-భూంత్లా?

మొదట్లో పరాజయమునుండి గౌరవప్రదంగా తప్పుకోవాలనే! అది కమ్యూనిస్టు ఉద్యమం కాదని యిరాయిస్తే, ప్రచురిత్యం కాదని, పార్టీపై [illegible] అన్నారు! కాని ఆ విషయం ఇదేనా! ఇక కష్టనివృతైన తెలంగాణా భీభత్స మంతా, తమ పార్టీప్రణ్యమే అని ఒప్పకొని, పోరాటాన్ని విరమించాం అన్నారు!

# కరుడుగట్టిన కులతత్వవాదంతో కమ్యూనిస్టులపొత్తు!!!

మొన్న మలబార్ గోపాలన్ గుంటూర్న దంపుడు వుపన్యాసం విని, అంతా అందుకే. (ఎందుకు పదవుల పంపిణీకి, స్వార్థానికి) అని సామాన్య పౌరుడు అన్నట్లుగానే వుంది కమ్యూనిస్టుల యెలెక్షన్ యెత్తులు!

వల్లపల్లితో కుదరలేదన్నారు! సరే! ఒప్పకుందాం! కాని ద్రవిడకళగం పెరియార్ తో యెలా పొత్తుకుదిరింది? ఔత్తరాహులను చీల్చి చెండాడాలనే, కరుడుగట్టిన ద్రవిడ మతోన్మాదంతోనా పొత్తు? మతాలు, కులాలు మను జులపాలిటి మత్తుమందులనే కమ్యూనిస్టులకా ద్రవిడ మతోన్మాదంతో పొత్తు! యెంతటి నైతిక పతనం! ఇంతకన్నా పతనమంటూ వేరే ఇంకోటి వుంటుందా?

ఈ వింతపొత్తుకు విపరీత వ్యాఖ్యానం!

పెరియార్ (ద్రవిడకళగం నాయకుడు రామస్వామినాయకర్) శారీరకంగా అభ్యుదయ శక్తుల! (Physi cally Progressive) ఇది సెలవిచ్చిన మాటగాదు. కమ్యూనిస్టు అగ్రనాయకుడనబడే కామ్రేడ్ డాంగే మొన్న మద్రాస్‌లో అన్నారు!

ఉత్తరాదివారిపై దౌర్జన్యాలుసాగిస్తూ, అరాచక పరిస్థితులు కల్పిస్తున్న పెరియార్ ధోరణి కాని అదికూడా చిత్తశుద్ధితో జరిగిన ప్రకటన అనటానికి అవకాశంలేదు. బొంబాయి నుండి పోరాటం విరమించామని గోపాలన్ అంటే, కలకత్తానుండి కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యాలయం పోరాటం ఆగిపోలేదంటుంది! ఇందులో యేదిసత్యం అనుకోమంటారు? ముఖ్య మార్గంగా పోరాటం తాత్కాలికంగా విరమించబడిందనుకోమంటారా?

దీని అర్థం అచ్చం తెలుగులో చెప్పాలంటే 'తెలంగాణా గొంతుకోత' తాత్కాలికంగా వాయిదాపడిందనేగా? కాకుంటే యింకేమిటి? దౌర్జన్య పోరాటం విరమించాం అనేవారు, ఆమాటల నెంత చిత్తశుద్ధితో చెప్పుతుంటే, అస్త్రసన్యాసం చేయ్యాలిగదా! అప్పుడుగదా వారి చిత్తశుద్ధిని శంకించకుండుటకు వీలు. మరి తెలంగాణాలో అడవి ప్రాంతాలలో సైన్యానికి వరుస సాయుధాలో, రహస్య కార్యాలయాల్లో, స్టెన్ గన్లు, బాంబులు ... ప్రోగుచేసిన తుపాకులు, యితర మారణ ఆయుధాలు అన్నీ యేమైనాయో గుంటూర్లలో కాల్చివెయ్యి గుండు బడినా' అన్నట్లు, వాటికూడా కాల్చివెయ్యడం ననిపించుకుంటారా పోవటానికి?

—పేజ 11 వ చూడుడి

# ప్రపంచ రాజకీయ పరిణామాలను సూచించే 'నాడియే'

## బ్రిటిష్ రాజకీయ పరిణామం అనిపించుకొంటుందా?

# చర్చిల్ విజయంతో

## సోకర్నో హత్యా ప్రయత్నం

ఇండోనేషియా రిపబ్లిక్ అధ్యక్షులు డా. సోకర్నోపై హత్యా ప్రయత్నం జరిగింది గాని దుండగుల ప్రయత్నం విఫలమైంది. సంతోషం.

కాని అన్ని పక్షాలవారూ ఆమోదించినగాని, ఆ బిల్లును తాము అంగీకరించమని, గాంధీ పటేల్ ప్రభృతులు తెలుపగా, చర్చిల్ పక్షీయుల ఆమోదాన్ని కూడా పొందటానికి అట్లీ

# 3-వ ప్రపంచయుద్ధం ముందుకొచ్చినట్లేనా?

బ్రిటన్‌లో జరిగిన జనరల్ ఎన్నికల ఫలితంగా క్లెమెంటు అట్లీ లేబర్ ప్రభుత్వం నిర్గమించి, విన్‌స్టన్ చర్చిల్ కన్సర్వేటివ్ ప్రభుత్వం ఏర్పడింది.

రెండుపర్యాయములు ఎన్నికలలో గెల్చి, సుమారు ఆరేండ్లుగా పరిపాలిస్తూవచ్చిన లేబర్ మంత్రివర్గం పతనమైంది, కన్సర్వేటివ్ మంత్రివర్గం ఏర్పడిన ఈ తరుణంలో—ఒక బ్రిటిష్ రాజకీయాలుమాత్రమే కాదు— ప్రపంచ రాజకీయాలుకూడా పొందగల పరిణామాన్ని గూర్చి సూక్ష్మంగా కొంత పర్యాలోకించుకోవడం అవసరం.

సర్వసాధారణంగా బ్రిటిష్ ప్రజాదృష్టిలో, కన్సర్వేటివ్, లేబర్ పార్టీలయెడ కొన్ని నిర్వచనాలు ఏర్పడివున్నాయి. బ్రిటిష్ సామ్రాజ్య నిర్మాతలుగా కన్సర్వేటివ్ పార్టీయెడ, బ్రిటిష్ సామ్రాజ్య సంస్కర్తలుగా లేబర్ పార్టీయెడ-బ్రిటిషుప్రజల భావం నిర్దిష్టమైవుంది.

ప్రపంచ రాజకీయాలలో నిన్న మొన్నటివరకు ప్రధానమైనపాత్రను నిర్వహించిన బ్రిటన్ స్వీయ రాజకీయాలతోపాటు, ప్రపంచ రాజకీయాలనుకూడా, తనతోపాటుగా మార్పు

ఆటిక్వరలోకే వస్తుంది" అన్నట్లుగా అప్పుడే జోస్యాలు చెబుతూవున్నారు.

ధూర్తుడు, కమ్యూనిస్టు విరోధి, యుద్ధప్రియుడు, సామ్రాజ్యవాది అయిన చర్చిల్, ప్రధానమంత్రి అయినాడుగనుక, ఇక బ్రిటిష్ రాజకీయాలు, తన్మూలంగా ప్రపంచ రాజకీయాలు



యాలు ఏవిధంగా పరిణమించనున్నవో వేచి చూడవలసివున్నది

అయితే, ఒక్కటిమాత్రం నిజం—

ప్రపంచంలో, అందునా, ముఖ్యంగా ప్రాచ్యఖండంలో బ్రిటన్‌కు అట్లీ ప్రభుత్వ హయాంలో మున్నెన్నడులేని కీర్తి ప్రతిష్టలు చెల్లుతింటే, ఇక ఈ జన్మలో బ్రిటన్ తన స్థానాన్ని మాత్రం నిలుపుకోలేదు—

పక్షానికి కృతావ్యవశ్య అయినది.

ఇర్లేన్, మలయా, పర్షియా, ఈజిప్టుల విషయంలోకూడా చర్చిల్ వర్గం లేబర్ దృక్పథాన్ని విమర్శిస్తూవచ్చింది. ఆవిధంగా వ్యతిరేకిస్తూవచ్చిన చర్చిల్ నేడు బ్రిటన్‌కు ప్రధాని అయినాడు.

ఈజిప్టు, పర్షియా, మలయాలలో పరిస్థితులు నానాటికీ విషమిస్తున్నవిగాని, సమాధానానికి రాలేదు. కాగా పర్షియా, ఈజిప్టుల సమస్యలు నేటికింకా బాగా విషమించగలవని, చర్చిల్ వాటితో ముష్టియుద్ధానికి దిగితే దిగనూ వచ్చునని, అంతట ప్రపంచ రాజకీయాలు ఏవిధమైన పరిణామం పొందగలవో, ఇప్పుడే చెప్పటం కష్టం—

ఏమైనా, అంతర్జాతీయ రంగంలో చర్చిల్ బ్రిటన్‌చేత ఇక ధణధణాలు మ్రోగించక తప్పదు.

ఒక అంతర్జాతీయ రంగంలో కేకాదు, అట్లీ లేబర్ మంత్రివర్గం, దేశ రాజకీయాలలో కూడా ప్రముఖ్యమైన మార్పులను తెచ్చింది.

రెండో ప్రపంచయుద్ధమూలంగా అస్తవ్యస్తమైపోయిన బ్రిటన్ ఆర్థిక వ్యవస్థను అత్యంత ప్రతిభావంతంగా చక్కదిద్ది, బ్రిటన్‌ను రక్షించింది అట్లీ ప్రభుత్వం.

బ్రిటన్‌లో సోషలిస్టు వ్యవస్థను నెలకొల్పడానికి అట్లీ ప్రభుత్వం అమలు జరిపిన అనేక పథకాలు— అనగా, "అందరికీ ఉచిత విద్య, అందరికీ ఉచితవైద్యం" వంటి సామ్యవాద పథకాలు అంతర్జాతీయంగా అభ్యుదయను కలిగించాయి. బొగ్గు పరిశ్రమను జాతీయం చేయాలని అట్లీ తలపెట్టినప్పుడు చర్చిల్ చేసిన గర్జనలు ఇంకా ప్రతిధ్వనిస్తూనేవున్నవి.

సోషలిజాన్ని అమలు పరచి కార్యరూపేణా ఏర్పరిచినట్లు, చేస్తూవున్న ఈ సమయంలో — అట్లీ మంత్రివర్గం పతనమై, చర్చిల్ మంత్రివర్గం ఏర్పడటంవల్ల ఈ మహాదాశయాలకు, కార్యక్రమాలకు ఎట్టి విఘాతం వాటిల్లగలదో ఊహించటం కష్టం—

ఏమైనా, బ్రిటిష్ ప్రభుత్వ సారథ్యంలో వచ్చిన ఈ మార్పుల ఫలితాన్ని, పరిణామాన్ని ప్రపంచం అత్యంత కుతూహలతో పరిశీలిస్తోంది.

# ఈజిప్టు, పర్షియాలలో యుద్ధం దూరప్రాచ్యంలో తారుమారు..

లను లోడుకుంటూరావడం కాదనరాని సత్యం.

బ్రిటిష్ సామ్రాజ్యానికి ప్రమాదం ఏర్పడ్డ తరుణంలో కన్సర్వేటివ్ పక్షానికి ప్రభుత్వ పట్టం కట్టుతూవుండటము, ఆ అవసరం తీరిన వెంటనే, సంస్కరణావసరాలు కావలసివచ్చినప్పుడు లేబర్ పక్షానికి అధికారాన్ని వప్పగిస్తూ వుండటము—స్థూలంగా బ్రిటిష్ రాజకీయపరిణామంలో గోచరిస్తూవుంటుంది.

అందుచేతనే ప్రపంచ రాజకీయజ్ఞులు "ప్రపంచ రాజకీయాల భవిష్యత్ పరిణామాన్ని గూర్చి తెలుసుకోవాలంటే, బ్రిటిష్ రాజకీయాలను 'నాడి'గా ప్రయోగించుకో వచ్చును" అంటూవుంటారు. యుద్ధం ప్రాప్తమయ్యే తరుణంలో కన్సర్వేటివ్ ప్రభుత్వము, అందులోనూ చర్చిల్ వంటి గడుగ్గాయి ప్రధానమంత్రిగాను వుండటం బ్రిటన్ క్షేమానికి చాలా అవసరం.

ద్వితీయ ప్రపంచ మహాసంగ్రామారంభంలో చాంబర్లేన్ మంత్రాంగమూడిపోయి చర్చిల్‌కు పట్టం కట్టడంలోని రహస్యమిదే.

"మూడో ప్రపంచం యుద్ధం ఎప్పుడు?" అని ప్రపంచము నలుమూలలా నేడు వినవస్తున్న ప్రశ్నకు ఇదమిత్థమైన ప్రత్యుత్తరం రావటంలేదు. కాని, బ్రిటిష్ ఎన్నికలలో జరిగిన ఈ ప్రత్యక్ష పరిణామాన్నిబట్టి, "మూడో ప్రపంచయుద్ధం

చర్చిల్ మంత్రివర్గ హయాంలో ఇట్టిది జరగగలదనే అనుమానానికి తగిన కారణం లేకపోలేదు. ఏమంటే అట్లీ లేబర్ మంత్రివర్గ పరిపాలనలో అనేక ప్రముఖ్యమైన మార్పులు సంభవించాయి.

బర్మా, ఇండియా, సింహళంవంటి దేశాలకు స్వాతంత్ర్యాన్ని ప్రసాదించడం ద్వారా, బ్రిటన్ ప్రాచ్య ఖండంలో పలుకుబడి పెంచింది. చైనాను, అమెరికా గుర్తించలేకపోయినా, దాని ఇష్టానికి వ్యతిరేకంగా బ్రిటన్ గుర్తించడంవల్ల ప్రపంచ రాజకీయాలలో బ్రిటన్ కీర్తి పెర్చింది. మలయా, పర్షియా, ఈజిప్టువంటి దేశాలలో బ్రిటన్‌కు ఎన్ని ఎదురు పన్నాగాలు బైలుదేరుతున్నప్పటికీ, అట్లీ మంత్రివర్గం సహనంతో వాటిని పరిష్కరించటానికి యత్నించింది కాని, దురుసుతనానికి దూకలేదు

అయితే, ఈపై అన్ని విషయాల్లోనూ అట్లీ ప్రభుత్వ ధోరణికి చర్చిల్ వర్గం వ్యతిరేకత చూపుతూనేవుంది.

1947 లో ఇండియాకు స్వాతంత్ర్యాన్ని ఇవ్వాలని లేబర్ మంత్రివర్గం నిశ్చయించగా దానికి చర్చిల్ కూటం తీవ్రమైన వ్యతిరేకత ప్రదర్శించింది. అంతటా, బ్రిటిష్ పార్లమెంటు

పక్షవాతమునకు
PARALYSIS CURE (REGD)
మాత్రలుగా శీఘ్రముగా పనిచేస్తుంది. ఆవ్యాధి నుండి మిమ్ముల విముక్తుల చేస్తుంది. ... రు 7/- లు.
బొమ్మా కేశవులు,
పక్షవాత (స్పెషలిస్టు) - సంతపేట - నెల్లూరు.

శ్రీవాణీ బుక్ డిపో
స్టేషనర్సు అండ్ బుక్‌సెల్లర్సు
ట్రంకురోడ్డు — నెల్లూరు.
అన్నివిధముల స్టేషనరీ సామానులు,
అన్ని రకాల పుస్తకములు దొరుకుచోటు.

భిషగ్వర పండిత గండికోట దూర్వాసశాస్త్రి A.M.A.C. గారి
సుకుమార రసాయనం
C. D. L. 520.
మలబద్ధమును రూపుమాపి సుఖవిరేచనము చేయును.
వికారముండదు — పథ్యములేదు
ఆబాలవృద్ధుల – గర్భిణీస్త్రీలుకూడా వాడవచ్చును.
శాంపిల్‌ప్యాకెట్టు 1-కి 0-2-6, డజను పెట్టె రు. 1-8-0
8 తులాల డబ్బీ 1-కి 1-4-0, డజను రు. 12-0-0.
అన్ని షాపులలోను దొరకును.
మార్తాండ ఆయుర్వేద ఫార్మసీ, రాజమండ్రి
నెల్లూరుజిల్లాకు ఏజంట్సు:—
మారుతీ జనరల్ స్టోర్సు—ట్రంకురోడ్డు—నెల్లూరు

## బంగారంతో పరారు

కృష్ణాజిల్లా - మైలవరంపోష్టు కుంటముక్కల గ్రామం ఇలాకా చిన్నాపురం కొమ్మాజారి అను కంసల బత్తుడు మా గ్రామమునందు 2 సం॥ల నుంచి తన కుటుంబముతో కాపురము చేస్తూ గ్రామస్థులకు నమ్మకం కలుగజేసి వారికి కావలసిన బంగారు, వెండి పనులు చేస్తూఉండినాడు. ఉన్నట్లువుండి 13-10-1951 తేది రాత్రి గ్రామస్థులు నగలు చేయుటకుగాను ఇచ్చిన షుమారు 40 కాసుల బంగారమున్నూ, 10 తులాల వెండిన్నీ తీసుకొని ఎవరికీ తెలియకుండా భార్యాబిడ్డలతో పరారైనాడు. ఈవిషయం కొండూరు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసికొనియున్నాము. ఇదుపరి విజయవాడలో ఇంకా 10 తులాల వెండిని జిల్లాలలో యెవరో ఒక వరాలుకు అమ్మినటుల వినికిడి గా యున్నది. ఈ కొమ్మాచారి వయస్సు 40 సం॥లు కురచగాను, లావుగాను, చామనచాయ రంగుతో, చిక్కనివెంట్రుకల గ్రాఫుగల వ్యక్తి. ఇతని భార్యకు 35 సం॥ ఉండును. ఈమె సన్నగాను, ఎర్రగాఉంటుంది. ఇతనికి 3 గ్గురు కుమారులు. 14, 12, 3 సం॥లు వయస్సుగలవారు. కుమార్తె 11 సం॥లు వయస్సుగలది. ఇతనితల్లికి షుమారు 80 సం॥ల వయస్సు. వీరందరితో కూడ గ్రామం విడచి పరారైనాడు. దీనిపోలిన ఎవరైనా తెలియజేస్తే రు 100/- లు బహుమానంఇవ్వబడును.

—కొండూరు బలరామిరెడ్డి - రామచపాలెం,
కొడవలూరుపోష్టు - కోవూరు తా॥

## కావలి డి॥ ము కోర్టులో

అసలు నెం 193 of 1951 రు

దొడ్డపనేని కామమ్మ సా॥ దగదర్తి తా॥
కోవూరు. ... —వాది.

1. తాళ్లూరు పెదవెంకయ్యనాయుడు 2. తాళ్లూరు సుబ్బమ్మ 3. కాండ్రె కృష్ణయ్య 4. కాండ్రె ఆదెమ్మ 5. గన్నవరపు రామయ్య 6. గన్నవరపు శేషమ్మ 1,2,5,6, దగదర్తి. 3, 4, చవటపాలెం తా॥ కోవూరు. —ప్రతివాదులు.

వాది పత్నోటు యిండెమ్నిటీకు దావా తెచ్చియున్నందున, 3, 5, 6 ప్రతివాదులకు నోటీసు నిమిత్తము తే 23-11-51 కికి వాయిదావేసియున్నారు వాయిదారోజు 10 గం॥లకు మీరు కోర్టుకు హాజరయి ఆక్షేపణలను తెలుపుకొనియెడల ఆరోజు కోర్టువారు విచారించి తీర్మానము చేయబడును.

—యం. వెంకటనారాయణయ్య,
వాది ప్లీడరు.

## చోడవరం డి॥ ము॥ కోర్టులో

O. P. No. 27 of 1951.

మద్దుల గిరిజాకుమారి (మై॥ గా॥) తండ్రి బల రామదాసు ... —పిటీషనరు.

చదలవాడ మాధవరావు —రెస్పాండెంటు.

జనరల్ నోటీసు:- అందరకు తెలియజేయునది ఏమనగా:- నీ తా॥ నూజువీడు రా॥ మద్దుల వారిక్రిష్ణవేణి 24-8-50 తేదిన గతించెననిన్నీ, సన్నిహితవారసు, కుమార్తె అగు పిటీషనరుకు వారిక్రిష్ణవేణి తా॥ యొనపరాన్నల దఖలుపడెననిన్నీ, గుంటూరు పోష్టాఫీసు S. B. అకౌంటు నెం 71798 కుగా రు 127-1-0 లేటు వారిక్రిష్ణవేణి పేర డిపాజిటుకాబడిన సొమ్ము పిటీషనరు రాబట్టుటకు సక్సెషన్ సర్టిఫికేటు యిప్పించ కోరి పిటీషను దాఖలుచేసెను. అందుకు యెవరికైనా ఆక్షేపణలు వున్నయెడల పై కోర్టుకు 19-11-51 తేది పగలు 10 గం॥లకు హాజరై తెలియపరచవలెనని యిందుమూలముగా ప్రకటించడమైనది.

—కల్లూరి జగన్నాధం,
పిటీషనరుతరఫు వకీలు.

# చిత్రజగత్

## నిర్మాతలకు ఒక కనువిప్పు "మాయపిల్ల"

### మా సినీ విలేకరి

తెలుగు చిత్రపరిశ్రమ అభివృద్ధి చెందుతున్నందుకు ఒకింత సంతోషము. చిత్రాలనిలువ దినదినానికి దిగజారిపోతున్నందుకు మరొకవంక విచారమూ వేస్తున్నది.

ప్రారంభ దశలో పౌరాణికాలుగాని, సాంఘిక చిత్రాలుగాని ఒక నిర్దుష్టమైన ఆశయంతో తీసేవారు. అందువల్లనే కథనిలువను బట్టి పౌరాణికాలు విజయాన్ని సాధించినా; అలాటి విజయాన్నే సాంఘికాలుగూడా పొందగలిగాయంటే కారణమదే. దాదాపు పదిహేను సంవత్సరాలక్రిందట వచ్చిన వందేమాతరం, సుమంగళి, మల్లీపెళ్లి, మాలపిల్ల, రైతుబిడ్డ వగైరా సాంఘికచిత్రాలను ప్రజలు నేటికి మరచిపోలేకుండావున్నారంటే కారణమేమంటారు? సంఘాన్ని చెడుమార్గం లోకి క్కిస్తున్న మంచిసమస్యలు తీసుకొని చక్కగా చిత్రించగలిగారు కాబట్టే అవి నేటికి సజీవంగా ప్రజల హృదయాలలో నిల్చివున్నాయి.

కాలం పరుగెత్తుతున్నది. శాస్త్రజ్ఞానం కరవేగంతో ముందుకు పోతున్నది. సాంకేంతికంగా ఎంతో అభివృద్ధి కానవస్తున్నది. సంవత్సరంక్రిందట ఎంతో అభివృద్ధికరమైనదను కున్న విషయం, సంవత్సరం తిరిగేలోపుగా శతాబ్దాలక్రిందటి పాతవిధానంగా తోస్తున్నది కైన్నా ఇంత వృద్ధదశలోవున్న యీదినాల్లలో కూడా, సాంకేతికంగా ఎంతో వెనుకబడిన చిత్రాలు వెలుగనిసించుకొంటున్నయంటే మన నేటి నిర్మాతల హ్రస్వదృష్టిని, చేతగానితనాన్ని నిందించకుండా ఎట్లావుండేగలం?

దేశం స్వతంత్రమైంది. దేశాన్ని, ప్రజలను ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నాయి. ప్రజలలో ప్రబోధం ఎంతో కావలసివుంది. నాటి కంటే నేడు సాంఘికచిత్రాల అవసరం మిను మిక్కిలిగావుంది. ఇలాటి సమయంలో పెక్కుమంది నిర్మాతలు సాంఘికాలను వదిలివేసి, జెత్తకథలను. ముసలమ్మ కథల్లను అర్థరహితంగా, ఔచిత్య భంగకరంగా నిర్మించి ఆర్థికంగాగూడా భంగపాటు పొందుతుండడం దురదృష్టకరం.

తెలుగు స్టూడియోలు అధికమయ్యాయి. పెట్టుబడిదార్లు కొల్లలుగా దొరుకుతున్నారు. నటులు, నటీమణులు వందలు వేలు ముందుకు వస్తున్నారు. సాంకేంతిక నిపుణులకు కొరవలేదు. ఇంత అనుకూల వాతావరణంలోకూడా తెలుగు చిత్రాలు ఇంత పతనావస్థలో వుండడం, కరిక్రమతో కళంకము, దక్షిణకుండా, జెత్తచిత్రాల వల్ల జాతీయసంపద దుర్వినియోగం గావింపబడుతున్నది.

సాంఘికాలకు ప్రజలనుండి ప్రోత్సాహము లేదుకదా పిక్కమాట అంటారు మన దర్శకులు, నిర్మాతలు. కాని చక్కగా నిర్మిస్తే ప్రజలెట్లా ప్రోత్సహించకుండా పోగలరు? పాతకాలం నాటి సాంఘికాలు - నిన్న మొన్న విడుదలైన "సంసారం" లాంటి చిత్రాలు ఆర్థికంగా విజయం పొందలేదా? తమ జీవితంలో ఒకేసారి తటస్థపడే బాధలే పెరకనుంటే తప్ప, మంచి చిత్రాలను చూడాలని ఇష్టపడుతున్న నిర్మాతలకు సాంఘికాలు తగిన ప్రతిఫలాన్ని ఇవ్వకుండా పోవడంలేదు.

పాత జానపదాలన్నీ గ్లోబుకు తున్నాయేగాని ఎన్ని నాశనం కాలేదు? అందువల్ల చూస్తూ చూస్తూగూడా వాటికిపూనుకొని డబ్బును సముద్రంలో పోస్తున్నారంటే విచారమేస్తున్నది.

ఇటీవల విడుదలైన "మాయపిల్ల"ను చూచిన తర్వాత, తెలుగు చిత్రపరిశ్రమ అభివృద్ధినికోరే ప్రతిఒక్కరికి యిదేఆలోచన కలిగింది. కథ అభూతము, అర్థరహితము, దక్షరేఖలాంటి చిత్రాల వలె ప్లాప్ వాల్యూమాత్రంవుంది. కాని కథాగమనం, పన్నిబేరాలుచూస్తే స్టేజినాటకాలు జ్ఞప్తికొస్తున్నాయి. హీరోసింహాని తెలుగువుచ్చరణ అసహ్యంగావుంది. అతనినటన ఫ్లాంఫ్టింగ్ వింటూ నటించే స్టేజినటునిలాగా వుండేది. చాలభాగం స్టూడియోలోనే జరిగినట్లుంది. సెట్టింగులన్నీగూడా కేస్త్రో వ్రాసిన బొమ్మలనీ స్పష్టముగా కనుపిస్తున్నవి. అసలుడైరెక్టరు చాలఠాన్ని అవి ప్రోమ్పటింపు చేస్తున్నాయన్నమాట!

సంభాషణకు వ్రాసిన సదాశివబ్రహ్మంగారి రచన ఇందులో రాణించలేదు.

సంగీతానికి ప్రాధాన్యతలేదు.

సెండిటివారం గడుపవలెనుంటే తెనుగుముఖములో వున్నదంటే, చిత్రం విఫలమను గూర్చి వేరుగా చెప్పనవసరం లేదనుకుంటా!

నిర్మాతలకు ఇది కనువిప్పుకాగలిగితే సంతోషిస్తాం. —మా సినీవిలేకరి.

(సినిమా వార్తలు 9 పేజీ)

## ఊసుపోక...

జనరల్ ఎన్నికలు సమీపిస్తున్న కొలదీ, దేశంలో ఎన్నికలజ్వరం ఒక్కొక్కడిగ్రీయే పైకిలేస్తూవుంది.

అప్పుడే హిమాచలప్రదేశ్‌లో ఎన్నికల జ్వరతాపం పొంగడము, కుంగడమూకూడా అయిపోయిందికాని, ఇంకా దక్షిణాదిన ఆ జ్వరరూపం ఒక ఆకారానికి రాలేదు.

జ్వరానికిముందు వచ్చే తలకాయనొప్పి, ఒళ్ళునొప్పి, కలతనిద్రగడం, ఆకలితగ్గి తెనుపులు వంటి లక్షణాలే ఇంతవరకు ఇచ్చట కనపడుతూ వున్నాయి.

ఈ లక్షణాలన్నీ ముదిరి ఒక రూపానికి వచ్చినతరువాతనే, దానికి ఒక పేరంటూ వైద్యుడు పెడతాడు. అయితే ఎన్నికల జ్వరానికి ఇంకా ఏరకం జ్వరమో నామకరణము కాకపోవటానికి కారణం, కేంద్ర పార్లమెంటరీబోర్డు వ్యక్తులపేర్లను యింకా ప్రకటించకపోవడమే. అభ్యర్థుల నామకరణము ధ్రువమైపోయిన వెంటనే, యెన్నికల జ్వరానికికూడా తగినపేరు పెట్టుకోవచ్చు. అదిన్నీ అతిత్వరలో జరుగుతుంది.

* * *

అయితే ఎన్నికల జ్వరమో, కొట్ల జ్వరమో, ఏ జ్వరమైనప్పటికీని అది లోలోన కుతకుతలాడకూడదని, బైటపడిపోతేనేకప్ప ప్రాణానికి ప్రమాదమని వైద్యం తెలిసినవారు అంటారు.

ఈ విషయం నిజమని, ఇటీవల ప్రజాపార్టీ వ్యవహారాలు రూఢిచేశాయి.

అసలు ప్రజాపార్టీ జన్మించిన తొలిదినాల్లో, ఆ దిద్ద రూపురేఖవిలాసాలను చూచి ప్రజలు మురిసిపోయారు. కాని, రోజులు గడిచినకొలదీ, నానినాటికదంతా "గాడిదపిల్ల కోమలం" గా పరిణమించింది.

అఖిలభారత రంగంలో ప్రజాపార్టీ వ్యవహారం ఈ విధంగావుంటే, ఆంధ్రలో దాని ప్రకృతి మరీ అధ్వాన్నమైపోయింది.

ఇది ఆదినుండీ రెండువాపుల దూడ. ఈపార్టీ అనుచరులందరూ ప్రకాశం-రంగాల ఇద్దరి నాయకత్వాల ఇరుకునపడి సతమతమవుతూ వచ్చారు. తుదకు ఈ నాయకత్వాల పరిణామం యెలాగుంటుందో అనేది అందరికీ లోలోన గుబులుగుబులుగానే వుండేవది. చివరకు అనుకున్నంతా అయిపోయింది.

ప్రకాశం - రంగాగార్లు విడిపోయినా అది తాత్కాలికమే అని, తిరిగి ఎన్నికలలో వారు కలిసిపోతారని ఇటీవల ప్రచారం బైలుదేరింది. ఇది కొంతలోకొంత ధైర్యాన్ని కలిగించినా - ఇంతలో, ప్రకాశంపంతులు గతవారంలో చేసిన ప్రకటన మూలముగా అందరి సంశయాలు తీరిపోయాయి. అందరి హృదయాలు చల్లబడ్డాయి.

హైందవ సాంప్రదాయంలో 'ఘటాశ్రాద్ధం' అని ఒకటివుంది.-ఏదైనా ఒక వంశం ఏదు తరాలదాటకట్లాయితే, పురుడు పుణ్యాలబాధను పరిమితం చేసుకోవడంకోసం ఆ వంశంలో రెండు శాఖలవారు తండ్రిద్దలుకొట్టుకొని, 'మీరు మేము విడిపోయున్నాము' అని అనుకొంటూరు - ఇదే ఘటాశ్రాద్ధం యొక్క అంతర్యం!

పురుడు పుణ్యాల బాధను బంధీని వదుల్చుకోవడానికి ఘటాశ్రాద్ధం పెట్టుకున్నా అలాటి శ్రాద్ధం పెట్టుకున్న వంశాలు ఇక ఉచ్చదశలోకిరావని, నానాటికి క్షీణించిపోతాయనికూడా అంటారు. అవదేమోగాని, అందుకు దాఖలాగా కొన్ని వంశాలు ఇప్పుడు ప్రైవేటుపుతారు.

—కొంత 12 వ పేజీలో

# జమీన్‌రైతు

2—11—1951 :: శుక్రవారము
శ్రీ ఖర, కార్తిక శుద్ధ తదియ


## కాంగ్రెస్ ఆర్థిక కార్యక్రమవిషయం

★

కాంగ్రెస్ జమీందారుల చేతులోని కీలుబొమ్మ యని, పెట్టుబడిదారుల పాలిటి పెట్టని కోట యని కమ్యూనిష్టులుమొదలు కొత్తగా పుట్టుకొచ్చిన కుక్కగొడుగు పార్టీలవరకు, ప్రతి వారూ ఒకటే రొద!

వాస్తవికత, సత్యాసత్యములతో నిమిత్తంలేని, చవుకబారు ఎలెక్షన్ ప్రచారానికి, అమాయకులను మోసగించటానికి యీ ప్రచారం ఎక్కడైనా వుపయోగపడదా అని వారి దుర్బుద్ధి! కాని లోకం అంతగుడ్డిది గాదు.

జమీందారీ — కేపటలిష్టువర్గాల పీకలు నొక్కి, వారి ఆస్తిపాస్తులు పీక్కొని, సామాజిక వ్యవస్థను శీఘ్రతార్ చేసెయ్యాలనే కమ్యూనిష్టుల కాలానుగుణ్యంగా కమయెత్తులు మార్చుకో వలసి వచ్చింది ఓట్లకోసం!

ధనికవర్గాన్ని ధ్వంసంచేస్తామనీ - వారి భూములన్నీ జాతీయం చేసేస్తామని యింతకాలం ప్రగల్భాలు కొట్టినవారే, తీరా యెన్నికలు సమీపించేసరికి గగనవిహారం ముగించుకొని భూలోకసంచారానికి దిగివచ్చారు!

వెనుకటి మాటలకు – యిప్పటి మాటలకు పొంతం లేకుండా పోయింది. ఆర్థికవిధానములో అనేకమైన మార్పులు చేసుకున్నారు! ముఖ్యముగా పారిశ్రామికరంగంలో.

ఈ వ్యవసాయక రంగంలోగూడ కాంగ్రెసు కన్నా తీవ్రతరమైన త్రివ్వి తలకెక్కించేదేమీ వుండబోదనిపిస్తుంది.

"ఈ ఆర్థికసమస్యకు బునాదివంటిది భూమి సమస్య. కష్టించేవారికే ఫలితం లభించాలనే ఆర్థికసూత్రంపై భూసంపద పంపిణీ గావాల ఇదే ఆశయంగా భావికాలంలో కాంగ్రెసు కృషిచేస్తుంది." అని ఢిల్లీ కాంగ్రెసుమహాసభ యెలుగెత్తి చాటింది.

తదనుగుణ్యంగా, యిప్పటికెప్పుడో భూసంస్కరణలకు ప్రథమ సోపానమైన జమీందారీల రద్దు, శిస్తుతగ్గింపుచట్టాలు రాష్ట్రాలలో అమలులోనికి వచ్చాయి. మరికొన్ని రాష్ట్రాలలో కౌలుదార్లరక్షణ, శిస్తుతగ్గింపులు, భూస్వాముల స్వంతకమతాల గరిష్ఠప్రమాణ నిర్ణయం వగైరా విషయాలపై శాసనాలు చేస్తున్నారు. ఇండియాలో అంతర్భాగమైన కాశ్మీర్ లో చైనాతో సమానంగా భూమి సంస్కరణలు అమలుజరుగుతూనే వున్నాయి.

కావున కాంగ్రెస్ ప్రభుత్వం భూసంస్కరణల విషయంలోగాని, పారిశ్రామిక సంస్కరణల విషయంలోగానీ వెనకబడిందనడం సమంజసం గాదు.

ఐతే, కాంగ్రెస్ వివిధసమస్యల పరిష్కారానికి గాంధీయ అహింసాత్మక మార్గాన్నే అనుసరిస్తుందిగాని, సాంఘికజీవనాన్ని, గ్రామీణ ధిద్రిణుల తారుమారుచేసే అరాచక రక్తపాత విధానాన్నిమాత్రం అనుసరించలేదు.

గత నాలుగేండ్లలో కాంగ్రెస్ కు రెంటిలో అవకాశం వుండిగూడ, చేయదగినంతగా సేవ చేయలేకపోయిందని అనటం పొరపాటేమౌతుంది! కాని అధికారంలోవున్నవారి సాధకబాధకాలను సానుభూతితో గాకపోయినా, వాస్తవిక దృష్టితోనైన ఆలోచించేవారికి యథార్థం బోధకాగలదు.

---

## పార్లమెంటుస్థానాలు

నెల్లూరుజిల్లాలోని రెండు పార్లమెంటు స్థానాలు ఇంకా ఏ నిర్ణయమూ కాలేదు. బెంగుళూరు కోదండరామిరెడ్డిగారు ఢిల్లీకిపోయి వున్నారు. దక్షిణపార్లమెంటు విషయంలో సాధారణంగా కోదండరామిరెడ్డిగారి విషయం మాట్లాడుతున్నారు అంటారు. ఏమైనా వచ్చేవారంలోపుగా రెండూ నిర్ణయమైపోగలవు.

---

## మినగల్లు దోపిడీ

### రైతుల తగాదాలో హరిజనుల ప్రవేశం - ధాన్యం దోపిడి పోలీస్ ఉదాసీనత

(మా విలేఖరి)

కోవూరు తాలూకా మినగల్లులో గత 25 తేది కొంతమంది హరిజనులు రైతుల యిళ్లలో దూరి ధాన్యం వగైరా దోపిడి చేసుకుపోయి నట్టు తెలుస్తున్నది.

గ్రామ రైతులలోనే రెండు పార్టీలున్నాయని, బండి శంకరరెడ్డి ఒక పార్టీకి, అల్లూరు స్వామిరెడ్డి, కరేటి మల్లారెడ్డి వగైరాలు మరొక పార్టీకి చెందినవారని. ఈ రెండు పార్టీలకు చెందిన కరేటి వెంకట్రామిరెడ్డి, పాలగా చంద్రశేఖరరెడ్డిగారలు మడకలొద్ద వివాదపడి, 25 తేది వుదయం ఒద్దూ కొట్టుకొంటుండగా హరిజనులు మల్లారెడ్డి మొదలగు వారి సహాయంగా ప్రవేశించి, వ్యతిరేక పార్టీకి చెందిన చొక్కా బోయిశెట్టి ఇంటిలోని సామానులన్నీ దోపిడి చేశారని, షేక్ ఖాదర్ యిల్లుగూడా దోచుకున్నారని, యింకా కొందరు రైతులయిళ్లలో ప్రవేశించి కొంతధాన్యం (దాదాపు నాలుగు పుట్లు) కొల్లగొట్టుకుపోయారని తెలుస్తున్నది.

రైతులు పోలీసుకు రిపోర్టు యివ్వగా, డిప్యూటీ సూపరింటెండెంటు పోలీస్ సిబ్బందితో పోగా, హరిజనులు పోలీస్ పై రాళ్లువిసరగా, కానిస్టేబుళ్ళ తలపాగలు గురిపెట్టారని, దూరంగావుండిన డి. ఎస్. పి వచ్చి పోలీసును చెయ్యిచేసుకోనీ కుండా చేశాడని. హరిజనులతో తాను హరిజనుడ్నని, అందువల్ల వారేమి భయపడనవసరం లేదని. హరిజనులముందే బహిరంగంగా చెప్పాడని; రైతులకు మీరేమిచేయకుంటే హరిజనులెందుకు యీవిధంగా చేస్తారు అని వారిని మందలించాడని, డి.ఎస్.పి గారి ప్రవర్తన రైతులను చాల భయభ్రాంతులను చేసిందని తెలుస్తున్నది.

మినగల్లులో యిదివరలోగూడా యిదే విధంగా తగాదావచ్చింది. సోషలిస్టు కర్తల రమణయ్య హరిజనులను రెచ్చగొట్టడం, వారు రైతులపై తిరగబడడం జరిగింది. ఇంతజరిగిన చోట తిరుగా దోపిడిజరిగితే పోలీస్ సక్రమంగా విచారించి, తగినచర్య జరపకుండా, ఉదాసీనత వహించడం కేవలం అక్రమం. పోలీస్ రక్షణకల్పించగలదనే ఆశే రైతులలో నశించింది.

అరవపాళెంలో పట్టపగలు దోపిడీజరిగి, పోలీస్ కల్లారాచూచికూడా, యిప్పటికి ఆ ప్రసక్తే ఎత్తుకోలేదంటే ఎంత దౌర్భాగ్యమో చూడండి! పోలీస్ పోను పోను ఎందుకు ఇంత వుదాసీనత వహిస్తున్నదో యీఅర్థంగా వడంలేదు.

జిల్లా సూపరింటెండెంటుగారు యిలాటి విషయాల్లో తగినశ్రద్ధ తీసుకోవలసివుంటుంది.

అత్యంత స్వల్పమైన, ఎవరికి ఆక్షేపణలేని స్త్రీ పునర్వివాహాదులనే సాంఘిక సంస్కరణను ప్రవేశపెట్టుటకే, నైజాం ప్రజాప్రభుత్వం పద్దెనిమిదినాలు వెనుక ముందులు ఆలోచి సలపి వచ్చిందంటే, యిక జాతీయ జీవనానికే మూలకందమగు ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టు విషయంలో అన్నివిధాలా ఆలోచించుటకు, అన్నిదృక్పథాలను పరిశీలించి సర్వసమగ్రమైన ఉత్తమ సంస్కరణలను ప్రవేశపెట్టుటకు మన ప్రభుత్వాలకు కొంతకాలం పట్టుటలో ఆశ్చర్యముండరాదు.

వ్యవసాయ సంస్కరణలకు అవసరమగు విచారణలు, విషయసేకరణలాంటి ప్రాథమిక చర్యలు ఇప్పటికే పూర్తయినాయి. ఇక కొత్త ప్రభుత్వాలు రావటంతోనే – తదనుగుణ్యముగా కాలోచిత మార్పులతో సంస్కరణలు ప్రవేశపెట్టుటకు ఢిల్లీ కాంగ్రెసు కంకణముకూడా కట్టుకొంది. కావున వ్యవసాయ సంస్కరణల విషయములో, రాజకీయ ప్రత్యర్థుల దుష్ప్రచారానికి లోనై – రైతాంగం కాంగ్రెస్ ను శంకించ వలసినదిలేదు.

---

### బందరు డి॥ ము॥ కోర్టులో

O. S. 273 of 1951 I. A. 1316 of 1951.

తోట మంగమ్మ ... —వాది.

వలమలశెట్టి అయ్యప్ప కుమారుడు వీరవెంకయ్య —ప్రతివాది.

యీ నెంబరు దావాలోనున్నూ, ఐ. ఏ. పిటీషనులోనున్నూ సర్వకాలంపిన సమన్లున్నూ, నోటీసులున్నూ 29–11–51 తేదీకి వాయిదా అయివున్నది. సదరు వాయిదాతారీకు పగలు 10 గం॥కు కోర్టుకుహాజరై ఆక్షేపణలున్నఎడల తెలుపుకోవలెను. లేనిచో యుక్తపాక్షికంగా చేయ దురని తెలియజేయడమైనది.

—యస్. శ్రీనివాసరావు, వాదిఅడ్వొకేటు.

---

### ఒంగోలు సబ్ కోర్టులో

A. S. No. 245 of 1951.

పొత్తూరి రామచంద్రయ్య —అప్పీలెంటు.

(1) దుగ్గి రామయ్య (2) భవనారి వెంకటేశ్వర్లు —రెస్పాండెంట్స్.

యీ నెంబరుకు అప్పీలెంటు ఒంగోలు డి॥ ము॥ కోర్టువారు O. S. 192 of 50 నంబరు యిచ్చిన తీర్పుమైన అప్పీలుచేయగా మీకు నోటీసు నిమిత్తము 27–11–1951 తేదీ వాయిదా. గనుక వాయిదాకు కోర్టుకుహాజరై మీ ఆక్షేపణలను తెల్పుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

—యస్. సత్యనారాయణరావు, అప్పీలెంటు అడ్వొకేటు.

---

### గుంటూరు అ॥ డి॥ ము॥ కోర్టులో

O. S. No. 378 of 1951.

సూదూరి గోవర్ధనయ్య ... —వాది.

(1) చాపరాల కిష్టబ్రహ్మం ఉ కంపెనీ (2) చాపరాల కిష్టబ్రహ్మం (4) కంకరాల వెంకట్రామయ్య (6) గోళ్లమూడి సత్యనారాయణ. 1, 2, 4 సాకిన్ – కిరపురం – 6 సాకిన్, గోమారు ... —ప్రతివాదులు.

ప్లయింటు పరిహారములకు వాది మీపైతెచ్చిన దావా మీకు తగిన నోటీసునిమిత్తం 23–11–51 తేదీకి వాయిదా వేసినారు. గనుక ఆక్షేపణలున్న యెడల వాయిదారోజున కోర్టువారికి మనవి చేయవలెను. లేనియెడల మీపై యుక్తపాక్షిక డిక్రీయివ్వబడును.

—పి. వెంకటసుబ్బయ్యపంతులు–వాదిప్లీడరు.

---

### In the Court of the District Judge NELLORE

O. P. No. 83 of 51

1. Kandukur Sundara charyulu 2. Panathula Penchalaiah 3. Putheti Subrahmanya charlu. ---Petitioners. Sriram Bramaramba, ---Respondent.

Notice to all and every one it may concern. The above Petitioners have filed the above o.p, for directing the respondent to furnish to the court the particulars namely 1. the present value of the choultry " కోనూరు వీరాచార్యులు విశ్వబ్రాహ్మణ ధర్మసత్రం" and its present condition 2. The accounts maintained by the respondent, her mother and her father; 3. The subscriptions collected for its repairs 4. The estimates for repairing the building etc. The said petition is posted for notice to 9-11-51. Any one interested in objecting the same may appear in court on that date and file their objections.

*—G. V. Subrahmanyam,*
Advocate for petitioners.

---


స్థాపితము 1920

కుష్ఠు - బొల్లి

సుఖరోగాది చికిత్సానిపుణులు

రెడ్డి & కో., (రిజష్టర్డు)

H.O గోపాలపురం–కర్నూలు(గోదావరిజిల్లా)

బ్రాంచి:- కావువీధి–నెల్లూరు




# కేంద్రపార్లమెంటరీకలగాపులగం!




# ఉత్తరాదికక్షల పునర్విజృంభణ!

# మధ్యభారత్‌లో మ[illegible]వంతు మంత్రులే!

## ఆంధ్ర అభ్యర్థుల నికరజాబితా

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాను పరిశీలించిన కేంద్రపార్లమెంటరీ కమిటీ ఆంధ్ర అభ్యర్థుల నికరజాబితా ప్రకటించింది. 13 అసెంబ్లీ స్థానాలవిషయంలో రాష్ట్రకాంగ్రెస్ శిఫారసులను కేంద్రకమిటీ అంగీకరించలేదు. అవిగాక రాపూరు, కోవూరు, భీమవరం స్థానాలకు అభ్యర్థులసూచనగూడ జరగలేదు.

నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గాలు రెండింటికి అభ్యర్థుల నియామకం యింకా ఆలోచనలోనేవున్నది. బందరునకు అభ్యర్థి (డా॥ పట్టాభి ఉపసంహరించుకొంటారన్నందువల్ల) యింకా నిర్ణయంకాలేదు!

## ఎలెక్షన్ కబుర్లు

# నెల్లూరు జిల్లా కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయంలో ఒక పెద్ద కుట్ర?

## వెంకటగిరి మార్పు

### స్వతంత్ర అభ్యర్థి




పార్టీలేదు, నాయకుడులేడు, ఎక్కడ బాధపుంటే అక్కడ దూరడం.

# వెంకటగిరిఅభ్యర్థిమార్పుదీని పర్యవసానంగా జరిగిందా?

# నెల్లూరు ముచ్చట్లు

— విమర్శకుడు —

శ్రీ గోపాలరెడ్డిగారు యీదినం స్వంత కారులో (గవర్నమెంటు కారులోగాదు) ఉదయగిరి ఎలెక్షన్ ప్రచారానికి వెళ్లుతు న్నారు.

◆ ◆ ◆

నెల్లూరు ఉత్తరపార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి ఏమగ సుందరరామిరెడ్డిగారు, బెజవాడ రామచంద్రారెడ్డిగారి స్వతంత్ర రక్షణ సంఘంలో ఉపాధ్యక్షులుగా వుండడం, పరస్పర విరుద్ధంగదా అనేది ప్రశ్న.

ఇది అతన్ని నిర్ణయించుటకు ముందు జరిగిన కథగా వుంటుందేమో! ఇప్పుడు రాజీనామా యిచ్చి, పత్రికలకు ప్రకటన పంపవలసివుంటుంది.

◆ ◆ ◆

రాళ్లూరు తాలూకా పొక్కుండల బట్టేకుల శ్రీకా తల్లెపు చెంచయ్య అనే అతన్ని ట్రంకు పెట్టెతో పోతూవుంటే అనుమానించి 26 తేది రాత్రి 2 గంటలకు నెల్లూరు రంగనాయకుల పేట గోపురం వీధిలో పట్టుకున్నారు. ఆ పెట్టెలో రొక్కం రూ 113 లు, వెండిసగలు మూడు జతలు, మూడు ప్రోనోట్లు, గుడ్డలు వగైరాలువుండినవి. ఇవి సవరాలవీధిలో ఆ రాత్రి చోరీపోయిన సొత్తు.

◆ ◆ ◆

26 తేదీ రాత్రి కావలి, సింగరాయకొండ మధ్య మంచివర్షం కురిసినది. మన్నేరు, వాటి కాల్వలు బాగా పారుతున్నవి. ఆ ప్రాంతం మాగాణి పైరులు చాలబాగున్నవి.

నెల్లూరు డెల్టాలో కొత్తపాలెం, కొరుటూరు, వెంకనపాలెం, మైపాడు వగైరా గ్రామాలలో పాగులకుకే సరిగా జరుగలేదు. పాగుబడిఅయిన పొలాల్లోగూడా పంటకే నమ్మకంలేదు. నిన్న మొన్నటికి కొద్దిపాటి నీళ్ళువచ్చినవి. కలిగిరి చెరువు సదరన్ కాలువ క్రింద కొంతభాగం పైర్లు ఎండిపోయి పశువులనుగూడా మేపారు. కొంతభాగం కొన వూపిరితోవున్నది. ఈస్టరన్ ఛానల్ క్రింద మెట్టభాగాలు దెబ్బతిన్నవి. అయితే ఇప్పటి వరకు పైర్లు చెడలేదు.

అథవా సిద్ధాంతులు చెప్పినట్లు నవంబరు మధ్యభాగంలో వర్షాలు కురవవచ్చును. కేవరి విత్తనాలు, గరికసన్నారి విత్తనాలు కావలసివున్నవి. డెల్టాలో కొన్నిచోట్ల కేవరి పండివున్నది. వెంటనే విత్తనాలు ప్రొక్యూర్ చేసి, వ్యవసాయశాఖద్వారా ధరఖరిపించి పెట్టవలసియున్నది. కలెక్టరు, డి. యస్. ఓ, వ్యవసాయాధికారి సంప్రదించుకొని తక్షణం చర్య జరుపుదురుగాక! ——


# పరిణామ శూలలకు
**Gastric Deuodenal Ulcers**
## దివ్యౌషధము



ఈ వ్యాధి ఆహారము జీర్ణము అగు వస్థానమును చేర్పడును. కడుపు నొప్పులు ఎన్ని సంవత్సరములనుంచి వుండినను ఎంతవాడా వుప్పు సేవించియుండినను - ఏవయస్సులో యుండినను గ్యారంటీగా 100/-కి నూరు కేసులు బాగుచేయబడును. 15 రోజులకు సరిపడు ఔషధం 20-0-0 లు.

అనేక వేలమందిని బాగుచేసి యున్నాము.

పి. సుబ్రహ్మణ్యం — లక్ష్మీపురం — నెల్లూరు (పరిణామశూలలకు స్పెషలిస్టు)


# ఎలక్షను

(7 వ పేజీ తరువాయి)

## గూడూరు గొడవలు

అప్పలుశాసనసీటు గూడూరు. పెమ్మలోలు వెంకటాద్రిమిరెడ్డిగారు కాంగ్రెస్ అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేస్తున్నాడని గతవారం పొరపాటున ప్రకటించబడింది. వెంకట్రామిరెడ్డిగారు కాంగ్రెస్ అభ్యర్థికే పనిచేస్తున్నారని, గోపాలకృష్ణారెడ్డితో గూడా పేర్లు తిరుగుతున్నారని వినుటకు సంతోషిస్తున్నాం. పొరపాటుకు మా విచారాన్ని తెలియజేస్తూ, వెంకట్రామిరెడ్డిగారి ఔదార్యానికి మా అభినందనా లర్పిస్తున్నాము.

వాకాడునుండి కాంగ్రెస్ టిక్కెట్టుకు దరఖాస్తువేసిన రాజారెడ్డి బి. ఏ. గారు, స్వతంత్రంగా పోటీచేయుమని ఎంతమంది ఒత్తిడిచేసినా అంగీకరించలేదనే వార్త యదార్థమైతే, అది అతని విశాల హృదయాన్ని, భావి అభివృద్ధిని సూచిస్తోంది. కేవలం ఇతరుల దురోహ్యలకులోనై వారిస్వ దృష్టితో తొందరపడినదానివల్ల ప్రయోజనం లేకపోగా, అందరిలో చెలితిబడడం జరుగుతుంది. ఈ విషయంలో రాజారెడ్డిగారిచర్య హర్షణీయం.

ఇక ఈశ్వరవాక వేణుగోపాలరెడ్డిగారి పోటీవిషయం నిల్వలోవుంది. మొన్న 25 తేదీ నెల్లూరులో శ్రీనివాసులురెడ్డిగారింట వెంకటగిరి కాపు ముఖ్యుల సమావేశం జరిగిందని, అందులో వేణుగోపాలరెడ్డిగారిని శ్రీనివాసులురెడ్డిగారిని పోటీ చేయుటకే నిశ్చయించుకున్నారని తెలుస్తున్నది.

శ్రీనివాసులరెడ్డిగారూ! మీరు ఎలాగో రాజకీయాలలో ప్రవేశించారు. కాంగ్రెసులో వున్నందుకు తగినపదవినిగూడాపొందారు. అలాంటప్పుడు, మీ నియోజకవర్గములో కాంగ్రెస్ అభ్యర్థికి మీరు వ్యతిరేకంగా పనిచేసినా, లేక మీరునిల్చినా ఎంత సబబుగావుంటుందో చూడండి! నిన్నటివరకు కాంగ్రెస్‌లోవుండి, నేడు ఎదురుతిరిగి ఓట్లుఅడిగితే ప్రజలు మీ నిజాయితీని శంకించరా? వ్యక్తిగతంగా అభిప్రాయభేదా లున్నంతమాత్రాన అసలు సంస్థకే ద్రోహం చేయడం రాజకీయమనిపించుకోదు. గ్రామ కక్షలను, వ్యక్తిగత విషయాలను రాజకీయాలకు ముడిపెట్టడం తగదు. రాజకీయాలలో రాణించాలంటే విశాలదృష్టితో వ్యవహరించవలసి వుంటుంది. ఇదివరలో మీ గ్రామపార్టీలను సర్దుబాటు చేసుకోమన్నందుకు మా మీద కోపమొచ్చింది. మేము ఏదృష్టితో సలహాయిస్తున్నామో ఆలోచించుకుంటే అది దేశక్షేమానికి, సంస్థ అభివృద్ధికి, మా చేసేసూచనలకు సరి బోధపడుతుంది. అందువల్ల ఇప్పుడుగూడా కాంగ్రెస్ వ్యతిరేకప్రయత్నాలు మాని, కాంగ్రెస్‌అభ్యర్థిని బలపరచి, ఉదాత్తంగా వ్యవహరించమని కోరుతున్నాము.

కాంగ్రెస్ అభ్యర్థి గోపాలరెడ్డి, చంద్రశేఖరరెడ్డిగారలు తమ ప్రచారంలో పార్లమెంటు అభ్యర్థి విషయం ఎత్తుకోవడం లేదట. రెండు స్థానాలు కలిసివున్న స్థానం ఒకరికొకరు జాయింటుగా కలసి ప్రచారంచేయాలి, యిరువురూ పలుకుబడి, అనుచరుల సహకారము, అభిమానుల చేయూతతో సంస్థ విజయాన్ని సాధించడం ముఖ్యంగాని ఒక్కరి విషయం చూచుకొని తక్కినవారి విషయం వదలడం సంకుచితమనిపించుకొంటుంది. మీ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా మీరుమాత్రం గెలిచి, తక్కిన అభ్యర్థి దెబ్బతింటే మీకు గౌరవమా? మీరూ తలవంచుకోవలసివుంటుందిగదా! అందువల్ల పార్లమెంటు అభ్యర్థి ఎవరైనా సంస్థపేరుతో అందరికి ప్రచారంచేయడం ధర్మమని, క్రొత్తగా రాజకీయాలలో ప్రవేశిస్తున్నారు కాబట్టి నిర్దుష్టంగా ప్రవర్తించి, హృదయపూర్వకంగా కాంగ్రెస్ అభ్యర్థులందరకూ పనిచేసి సంస్థ గౌరవాన్ని కాపాడి, మీ నిజాయితీని రుజువుపరచుకోవడమవుసరమని గోపాలరెడ్డిగారికి మా సలహా! బహుశా అభ్యర్థి నిర్ణయం కానందువల్ల మౌనీభావంగా వుండివుంటారేమో! అభ్యర్థి ఎవరైనా సంస్థపేరుతో ప్రచారం చేసుకోవచ్చుగదా!

కమ్యూనిస్టుపార్టీ తరఫున ఈ నియోజకవర్గంలో కొమరవారిపాలెం డాక్టరీచేసులో మాస్టాయిగావున్న సి. సి. సుబ్బయ్య పోటీ చేస్తున్నాడట. సోషలిస్టుపోటీగూడా వుంటుందట.

తాను నిశ్చయోద్దేశ్యంతో ఒక పత్రికను గూడా పెట్టుకొని ప్రచారం చేసుకుంటుండిన పి. సి. రెడ్డిగారు నిలువబోవడంలేదట. 'నవశక్తి'ని కమ్యూనిస్టులకు అప్పజెప్పారుగూడా. ఎక్కడైనా స్థిరంగ వుంటేగదా పైకిరావడానికి!

గుర్రేటిపోటీ చివరిదాకా వుంటుందా లేదా అనేదిగూడా అనుమానమంటారు. వేచిచూద్దాం!

\+ \+ \+

## రాపూరు అభ్యర్థి

25 తేదిరాత్రి రుద్రమ్మలతలపూరులో కరణం పద్మనాభయ్యగారి అధ్యక్షతన ఆ నియోజకవర్గంలోని కమ్మ ప్రముఖుల సమావేశం జరిగింది. కమ్యూనిస్టులతో సహా దాదాపు రెండువందలమంది పాల్గొన్నారు. తమ నియోజకవర్గానికి శ్రీ నేలటూరు సంజీవప్ప నాయుడుగారిని అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నుకొంటూ, ఆయనకు వచ్చినపార్టీ తరఫున పోటీచేయుటకు అవకాశమిచ్చారట. సంజీవప్పనాయుడుగారు కాంగ్రెసు తరఫున పోటీచేస్తానని ప్రత్యక్షంగా చెప్పలేదట. సంజీవప్ప నాయుడుగారు, చదువు లేదుగాని, నీతి, నిజాయితీగల పెద్దమనిషి. గొప్ప దాత. తాలూకాప్రజల అభిమాన పాత్రుడు. సమావేశం బాబూనాయుడు గారి అభ్యర్థిత్వాన్ని బలపరచడానికి పురస్కరించబడ్డా, పర్యవసానం వ్యతిరేకంగా మారింది.

ఆ సమావేశంలో తన్ను ఎన్నుకోలేదనే కోపంతో బాబునాయుడుగారు స్వతంత్రంగా పోటీచేస్తారట. ఆయన స్వతంత్రంగా పోటీచేస్తారట. వారి కుటుంబంపట్ల మాకు ఎంత అభిమాన విశ్వాసాలున్నా, వారి అభ్యర్థిత్వాన్ని మాత్రం బలపరచలేము. నాయుడుగారు యిప్పటికైనా విరమించుకోవడం వుత్తమమని మా అభిప్రాయం.

× × ×

## నెల్లూరుస్థానం

అన్నిపార్టీలతోపాటు హిందూమహాసభ శవసమాధినుండి పైకిలేచింది. 28 తేదీ జరిగిన సమావేశంలో కేశవలక్ష్మీనర్సారెడ్డి -గారు ఫోన్‌ద్వారా అధ్యక్షులుగా, చింతలపాటి రావు, సంజీవశెట్టిగార్లు ఉపాధ్యక్షులు, సిద్ధవరపుపిచ్చిరెడ్డి కోశాధికారిగాఎన్నుకోబడ్డారు. దీనితో శా. రామనాథానికి గాని పైడావారికిగాని సంబంధంలేదట. కొత్త కమిటీ 12 స్థానాలకు అభ్యర్థులను పెట్టుందట.

కొంతకాలం ధర్మరక్షణసంఘంగావుండి, ఎటికల స్వతంత్ర రక్షణసంఘంగామారిన రామచంద్రారెడ్డిగారి బృందం, కొత్తగా హిందూమహాసభ రంగులూనుకుంటుందని, ఆపార్టీతరఫునకే వీరి పోటీవుంటుందని ఆ కార్యకర్తలలో ఒకరంటారు. రెడ్డిగారికృపతోనే ఇది జరిగిందిగాబట్టి దీనికొన్ని వ్యాఖ్యానాలైనా వెలిగించవచ్చు.

గతవారంలో జస్టిస్‌ప్రముఖులు సంజీవశెట్టిగారియింట్లో కమ్యూనిస్టులతో మంతనాలు జరిపారట. నెల్లూరులో ఖండవల్లి కృష్ణారావు అభ్యర్థిత్వం వుపసంహరించుకొని రాఘవరెడ్డిని రామచంద్రారెడ్డి వర్గీయులను బలపరిస్తే, కోవూరుతాలూకాలో బస్వారెడ్డి శంకరయ్యకు పనిచేయగలమని చెప్పారట గాని, కృష్ణారావు అందుకు నిరాకరించారట. అంటే ఏ. సి. కి పరమమిత్రులుగా వుంటుండిన సిద్ధవరపు వగైరాబృందం ఆయన ఓటమికే తీవ్రకృషి కిదారితీస్తున్నారన్నమాట.

ఎవరెన్ని చెప్పినా ఆఖరులో కాంగ్రెస్ ఏ. సి. రెడ్డిని ముస్లాతీకమందికైనా బలపరుస్తారు. పల్లెలలో ఏవిధంగానూ ముస్లాతీ బలం వుంటుంది. పొన్నలూరు రెడ్డికి బంధుత్వాలు, ములాయిజాలుతప్ప పనికేరావు. ఖండవల్లి వీరరాఘవరెడ్డిలో పంచుకుంటాడేగాని ఏ. సి. లో పంచుకోలేదు. ఆ వివరాలు చర్చిద్దాములెండి!

\+ \+ \+

## కోవూరు అభ్యర్థి

ఇంకా నిర్ణయంకాలేదు. బహుశా 5, 6 తేదీలలో నిర్ణయించవచ్చు. మాకు తెలుస్తున్నంతవరకు, ఒక లీడింగులాయరు యిచ్చట అభ్యర్థిగా వుండవచ్చు. ఆయనతప్పితే ఒక కోజేతయుకవకుడు వుండే అవకాశంగూడా లేకపోలేదు. కరణము, తప్పితనులేని ఆ లాయరైతే ఎంతోబాగుంటుంది.

\+ \+ \+

## ఆత్మకూరు

రాఘవయ్యగారు వద్దంటేనే ఈఅభ్యర్థి నిర్ణయంకూడా త్వరలోనే జరుగుతుంది. చాలభాగం తిరుపతినాయుడుగారు వుండవచ్చు. వారుతప్పితే మేము చిరకాలంగా సూచిస్తున్న సంజీవరెడ్డితప్పక వుండగలడు.

——

## బాలరాజు మహర్షి

బాలరాజు మహర్షిగారు వచ్చియున్నారు. ఔషధములు ఇస్తారు. మేము సూచించినట్లు డాక్టర్లద్వారా ఔషధాలిచ్చుటకు సమ్మతించారు. డాక్టరు విశ్వనాథం, డాక్టరు యం. శ్రీనివాసరావుగారలద్వారా కొన్ని రోగాలకు మందులిప్పిస్తున్నారు.

# శ్రీ బాలరాజు మహర్షి

మాచకమ్మ

మందార పువ్వులు (దాసాని) దినానికి రెండువంతున 22 రోజులు సేవించిన మాచకమ్మ రజస్వలయగును.

ముట్టుకట్టుగూడా నెమ్మదించును.

ఉబ్బనము

వెదవల్లి ఆకురసము 1½ తులం వంతున 9 రోజులు తీసుకోవేది. దినమునకు 1 పూట వంతున

కొర్కా యుద్ధం

కానుగ కాయ పైబెరడు చూర్ణంచేసి. దినమునకు 2 పర్యాయములవంతున తేనెతో యివ్వేది. 9 దినములు చాలును. 2 గురిగింజల యెత్తు.

చెముడు

తెల్లగోంగూర గట్టి యెండబెట్టి, వసపాలతో కలిపి, వడియగట్టి చెవులో వేసేది. ఒక నెల వాడవలెను.

గోక్కున ఆకురసము పిండినను చెముడు నివారించును.

కురుచ అవయవములు

"అవ" సేవించిన కురుచగానుండు అవయవములు పెరుగును.

శ్వేతకుష్ఠువు

ఆగాకరపువ్వు చూర్ణము 1/4 తులము వంతున నీళ్లతో యివ్వేది. 9 రోజులు యివ్వవలెను. దినమునకు 2 పూటలు

అతిమూత్రము

చేదు దోస విత్తనాలు చూర్ణించి బెల్లముతో యివ్వవలెను. ¼ తు. వంతున 21 దినములు.

క్షయ

ద్రాక్ష తిరుగుడుపువ్వు యెండించిన చూర్ణము 1/4 తు. వంతున ఉదయం వెన్నతోను, సాయంకాలం తేనెతోను యివ్వవలెను.

దేహంమీద మచ్చలు

అడ్డసరంఆకు యెండించిన చూర్ణం పూ 1-కి 0-2-0 యెత్తు తేనె అనుపానంతో ది 1-కి రెండు పూటలు యివ్వవలెను. దినమునకు రెండుసేర్ల మజ్జిగ వాడవలెను.

కుష్ఠువ్యాధి గూడ నెమ్మదించును. మజ్జిగ చాలా ముఖ్యం. 21 దినములు వాడవలెను.

చెలిది

వంకాయగింగా వచ్చే చెలిదివ్యాధికి అరటిబెల్ల చూర్ణం ½ తులం నీళ్లతోయివ్వేది. 19 పూటలు చాలును. దినమునకు ఒక పూట వంతున

మొటిమలు

తేలుకొండిచెట్టు (హస్తికుండి) గంధమతీసి పూసిన మొటిమలు నెమ్మదించును.

పరిణామశూల

రాలిన చింతపువ్వుల చూర్ణం ½ తులం వంతున దినమునకు 2 పూటలవంతున 21 దినములు. యివ్వేది.

వాంతితో కూడిన పరిణామశూలకు గింజలు తీసిన వెలగపండు 40 రోజులు ఉపయోగించేది.

తెల్లవెంట్రుకలు నల్లబడుటకు

బూజుదుంప (చాలపెద్దది) చెరదుదులిపి, తరిగి. గింజలుతీసి యెండబెట్టి, గానుగఆడించి చమురుతీసి 11 దినాలు పూసిన తెల్ల వెంట్రుకలు నల్లబడును. ఈదుంప ఉదయగిరిలో దొరుకును.

బట్టతల

నల్లచేదుదుంపరసం బట్టతలనుమాన్పి వెంట్రుకలు మొలిపించును. కొబ్బెరనూనెతో కలిపి పూయవలెను.

ముక్కులో పెరిగిన రోమములకు, ముక్కుమీద యీరకపు మచ్చకు.

మూలబంధమునకు యీ ఆకులు వాడివేసి

10 దినాలు కడుపుమీద కట్టేది.

తెల్లకుసుమ

మారేడుచెట్టుచూర్ణం బియ్యపుకడుగు అనుపానంతో ది 1 కి ఒకపూటవంతు 19 దినములు వాడేది. ఫలము కూడును.

ప్రదరం

ఆకతెల్లి కషాయం 1 తులం రోజు 1 కి మూడు పర్యాయములు వంతున 3 దినాలు మాత్రం యివ్వవలెను. అంతకుమించి యివ్వకూడదు. కారం తక్కువగా వాడవలెను.

* * *

మహర్షిగారు తిరుపతినుండి ఓపనులలో 26 తేది నెల్లూరువచ్చిరి. తిరుగా వండికోడలబ్రాయాణ సన్నాహంలో వున్నారు

—

## ఒక తార అరెస్టు

వార్త చాలా పాతది. అయినా పాఠకులకు క్రొత్తకోసం ఆకే ప్రాంతంలో ప్రకటిస్తున్నాము.

ఇటీవల కడుపులో క్యాన్సర్ చిత్రాలలో నటిస్తూ, ఇప్పటినుంచే దర్శకుల మెప్పుతో ప్రముఖతారలు స్థానం సంపాదించుకున్న ఒక తార, యిటీవల తన స్నేహితురాలిని, తాను వాడుకొనే కారు మరమ్మతు చేస్తున్నప్పుడు, తాను పూర్తిగా ఒంటరిగా ఉన్నప్పుడు, మెడికల్ కాలేజీలో పోయిగా, స్వేచ్ఛగా, చక్కగా కారు నడుపుకొంటూ వుండగా, సిటీ పోలీసు ఆమెను అరెస్టుచేసి, తర్వాత వదిలారట.

ఇలాంటి నిజ సంఘటనలు ఆ పత్రికలో తీరని కళంకం కాదంటారా!

* * *

## సినిమా వార్తలు ★

## చిత్రోత్సవం

వచ్చే సంవత్సరం జరిగే అంతర్జాతీయ చిత్రోత్సవం, ఈసారి మన దేశంలో, బొంబాయిలో జరుగనున్నది. 1952 జనవరి 24 నుండి ఫిబ్రవరి 6 తేది వరకు బొంబాయిలో, ఫిబ్రవరి 7 నుండి 13 మద్రాసులో, 14 నుండి 20 వరకు ఢిల్లీలో, 21 నుండి 27 వరకు కలకత్తాలో ఉత్సవాలు జరుగుతాయి. వివిధ దేశాలలో నిర్మాణమైన చిత్రములను, చిత్రములను యీ ప్రదర్శనాల్లో చూడవచ్చు. మన స్వర్గసీమ, చంద్రలేఖ చిత్రాలు యిదివరలో యిలాటి ఉత్సవాలకే విదేశాలకు వెళ్లివచ్చినవిషయం పాఠకులు మరచిపోయివుండరు!

* * *

## సాహసమే!

'మనదేశం'లో పేరుమోసి, 'పేరంటాలు'లో పూర్తిగా దెబ్బతిని, కొంతకాలం అజ్ఞాతంలో వున్న కృష్ణవేణి, మీర్జాపూర్ వారి ప్రఖ్యాత వెండితెరమీద దర్శనమివ్వబోతోంది! చిత్రం సాంఘికం. పేరు 'సాహసం'. నటులు కృష్ణవేణి, ప్రభాకరరావుగారలు.

కృష్ణవేణి దర్శనమిచ్చిన ప్రతిచిత్రమూ దెబ్బతినడం జరుగుతూనేవున్నా తిరుగా ప్రారంభించడమంటే సాహసమేగదా!

—

# మరొకపోటీ తెలుగు చిత్రం?

## సవరణ

గతవారం ప్రకాష్ ప్రొడక్షన్స్ వారు తీయబోయే కొత్తచిత్రం పేరు "కన్నకడుపు" అని పొరపాటున ప్రకటించబడింది. 'కన్నకడుపు' కాదు 'కన్నతల్లి' అని గమనించవలెను. పొరపాటునదొర్లినా 'కన్నతల్లి' కంటే 'కన్నకడుపు' బాగుందికదండీ!

ప్రకాశరావుగారు కోడంబాకంలో ప్రకాష్ స్టూడియోస్‌ను నిర్మించినవిషయం పాఠకులకు తెలిసిందే. ఆ స్టూడియోలో "కన్నతల్లి", తోటమాలి అనే రెండు చిత్రాలకు ఒకటి రెండు మాసాల్లో ప్రారంభోత్సవం జరుపుతారని కేవలం పిల్లల సరదాకొరకు ప్రత్యేకంగా రెండు మూడు చిత్రాలు తీయటంకూడా ప్రకాశరావుగారు సంకల్పించుకొనివున్నారని తెలుస్తున్నది.

* * *

## మరొక లక్ష్మమ్మ

తెలుగు సినిమారంగంలో పోటీలు తప్పవనట్లుంది. పరిశ్రమ తొలి దశలోనే ద్రౌపదీ వస్త్రాపహరణంలో మన నిర్మాతలు యీ పెద్ద మార్గం త్రొక్కనారంభించారు. ఆ తర్వాత యిటీవల లక్ష్మమ్మలో ప్రత్యక్షమై, నిర్మాతలకు తగిన గుణపాఠం చెప్పించుకున్నారు, యిప్పుడు వినవస్తున్న వార్తలనుబట్టి వారిలో అలాటి మార్పేమీ వచ్చినట్లుతోచదు. లేకుంటే 'శ్యామ్ బాబు' కథను మళ్లీ ఎక్కువమంది తీయబూనుకుంటారా?

బలరామయ్యగారు దృష్టి అన్యథా మరలించక 'చిన్నకోడల్ను' జనాకర్షణీయంగా నిర్మించాలని కోరుతున్నాము

* * *


# యోగ రత్నాకరము

ఆయుర్వేదాలోగ్యముల గోడువారందరు చదువదగినది

ప్రతిమ — ద్వితీయసంపుటము రు 13/-

ఖర్చులు ప్రత్యేకము.

డాక్టర్ ఏటూరు శ్రీనివాసాచార్యులు

దండువారివీధి—నెల్లూరు.

గనోక్వీన్


అన్నిసెగలకు గంటలలోగుణము

ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి.

# మీ పొలంలో ప్రతిపనికీ పనిముట్లు

ఫెర్గుసన్ మీకు వీటిని అందివ్వగలదు

1. దున్నుటకు — పదిఅంగుళాల రెండుచాళ్లనాగలి
2. మట్టిని ఎత్తిపోయుటకు — మన్నుతోడు యంత్రము
3. మీపొలంలో రవాణా సౌకర్యానికి — రవాణా పెట్టె



—— ఇంకా అనేకం ——

ఫెర్గుసన్ ట్రాక్టరు (24 H. P.)

(డీలరువద్ద, స్థానిక పన్నులుగాక)

వెల రూ 7,100/- లు.

★ ★ ★ ★

—: డీలర్లు :—

కమానీ ఇంజనీరింగు కార్పొరేషన్ లిమిటెడ్

సాకర్ మాన్షన్ — 2 జోన్స్ స్ట్రీట్

బ్రాడ్వే — మద్రాసు 2.

KAMANI ENGINEERING CORPORATION LTD. BALLARD ESTATE, BOMBAY.

## మదనపల్లి డి॥ ము॥ కోర్టులో

O. P. No. 34 of 1951.

శెట్టిపల్లె జయరామిరెడ్డి (మైనర్) సంరక్షకర్త తండ్రి శెట్టిపల్లె గిరెడ్డి —పిటిషనరు.

(1) తాతిగారి సుబ్బారెడ్డి (2) మా పూరు మురేందిర్రి గంగాధరరెడ్డి (3) యనముల వెంకటాద్రి రెడ్డి ... —రెస్పాండెంట్లు.

1-వ రెస్పాండెంటుకునోటీసు: యీనెంబరు గాని రెస్పాండెంట్లు యీ కోర్టు File O. S. 413 of 49 నెంబరుతోటి Suit pronote ను Forgery చేసినాడనిన్ని, అందువల్ల రెస్పాండెంట్లుపైన పై కోర్టువారు Prosecution నిమిత్తమై Criminal Complaint దాఖలు చేయుటకై పిటీషనరు మళ్ళీ దాఖలు చేసియుండే టందున, అందుకు రెస్పాండెంట్లకు ఏమైనా ఆక్షేపణ ఉన్న యెడల ఖుద్దునగాని - ప్లీడరుద్వారా గాని పై కోర్టువారియెదుట 22-11-1951 తేదీ పగలు 11 గం॥కు హాజరై తెలుపుకోవలెనని ఇందుమూలకంగా తెలియజేయడమైనది.

—ఎ. నంజుండప్ప – పిటీషనరుప్లీడరు.

## కొవ్వూరు డి॥ ము॥ కోర్టులో

O. S. No. 382 of 1949.

కొడవటి అప్పన్న ... —వాది.

మడిచర్ల నర్సన్న వగైరా —ప్రతివాదులు.

యీ డిక్రీదారుకు కొవ్వూరు తా॥ దొమ్మేరు గ్రామం తా॥ ప్రతివాదులయొక్క పాటుస్థలం తాటియాకుల మిద్దెయిల్లు సిహా పై కోర్టువారి యెదుట 13-11-1951 తేది పగలు 11 గం॥కు వేలము వేయబడును.

—రాంపల్లి లక్ష్మీనరసింహం - అడ్వకేటు.

## కావలి డి॥ ము॥ కోర్టులో

అసలు నె 164 / 1951 రు.

యక్కల వీరారాఘవులు – చల్లగరిగెల – వుదయగిరి తాలూకా ... —వాది.

బత్తిన నరసింహ్వ – బత్తినవారిపల్లె – వుదయగిరి తాలూకా ... —ప్రతివాది.

యీ నెంబరును ప్రాంశరినోటునుబట్టి వాది ప్రతివాదిమీద దావా చేసినందుకు నోటీసుకు గాను 20-11-1951 తేదీకి వాయిదా వేసియున్నారు. వాయిదాతేదీ పగలు 10 గంటలకు కోర్టుకుహాజరై ప్రతివాదికిగల ఆక్షేపణలు తెల్పుకోవలెను. లేనియెడల పరోక్షమున విచారించి డిక్రీచేయబడును.

—యం. వెంకటనారాయణయ్య–వాదిప్లీడరు.

# పల్లెటూళ్లు

## క్షామం

### పొదిలి తాలూకా

రాష్ట్రమంతా వర్షించి పైరు పంటలతో కళకళలాడుచున్నకే మా తాలూకా అంతంతమాత్రంగా వుండేది. ఈ సంవత్సరం ఇంతవరకు వర్షంలేదు. ఎండిపోయిన పల్ల జొన్న, కొర్రి ఆరకవగైరాలు పశువులను మేపుకొనుచున్నారు. బావులలో కూడా నీళ్లు అడుగంటిపోయినందున, తోట పైర్లు ఆశకూడాలేదు. రోహిణీ కార్తెలో వేసిన ఎర్రజొన్నకూడా తెగులువల్ల పాడైపోయినది. తినుటకు తిండిలేక ప్రజలు, మేతలేక పశువులు భరింపరాని బాధలనుభవిస్తున్నారు. తాలూకాలోని చేదలక్ష్మి డెల్టా ప్రాంతాలకు వలస పోతున్నారు. కావున ప్రభుత్వం వెంటనే తగిన ఏర్పాటు గావించవలెను. —వై. ఆదెయ్య.

### దర్శితాలూకా

గతసంవత్సరం పంటలేదు. ఈసంవత్సరమూ పండలేదు. చెరువులక్రింద కరిపైరు ఎండిపోయింది. మెట్టపైర్లు పండతాయనే ఆశకూడా లేదు. ప్రజలకు తిండిలేదు. పశువులకు గ్రాసం లేదు. దల్సి అప్పులుపుట్టడంలేదు. పుట్టినా గింజ కనబడడంలేదు. పెద్ద కుటుంబాలు గౌరవంగా పస్తులుంటున్నాయి. వెంటనే కరవు పనులు ప్రారంభించి, చౌకడిపోలు అధికంచేసి వాటికి ధాన్యం పుష్కలంగా సరఫరాచేయుట అవసరం. పశువులకు డెల్టాప్రాంతాలనుండి గడ్డి దెప్పించి రైతులకు వ్యవసాయ డిపార్టుమెంటుద్వారా అప్పురూపముగా సరఫరా చేయవలెను. —బోడపాటి యల్లమందయ్య.

### కనిగిరి స్థితి

ఈ పట్టణంలో రేషనింగు అమలులో వున్నది. కొంతకాలం ఆరు ఔన్సులు, కొన్ని రోజులు నాల్గు ఔన్సులు ఇచ్చారు. గతవారం రెండు ఔన్సులుమాత్రమే ఇచ్చారు. మధ్యతరగతి ప్రజలు, ఉద్యోగస్తులు నలిగిపోతున్నారు.

తాలూకాలోని డెల్టా ప్రాంతంనుండి 8000 బస్తాల ధాన్యం యిప్పటికే తెచ్చినట్లున్నా. అందువల్ల ఆ ప్రాంతంలోకూడా కటకటలాడుచున్నట్లు తెలుస్తున్నది. టవునులో రేషన్ దుకాణాలలో బియ్యం లభ్యంకావడంలేదు గాని, చాటుమాటుగా సేరు రూ 1-4-0లకు ఎన్ని సేర్లయినా దొరుకుతున్నవి. ఇదంతా ఎట్లా జరుగుతున్నదో ఏమో భగవంతునికే ఎరుక. ప్రభుత్వం ఈ బ్లాక్‌మార్కెట్‌ను అరికట్టలేకుంటే ఎట్లా? ఎన్నో ప్రభుత్వ కార్యాలయాలు, కోర్టులు, స్కూల్సువున్నాయి. ప్రభుత్వం ఏమాత్రం తాత్సారంచేసినా తీవ్ర పరిస్థితులు ఏర్పడగలవు. —యం. శ్రీరామమూర్తి.

### ఉదయగిరి తాలూకా

మోపాదు ప్రాజెక్టుక్రిందకూడా పైర్లు పండలేదు. వేసిన నార్లు ఎండిపోయాయి. రైతులు, కూలీలు తిండిలేక అవస్థపడుచున్నారు. మనకు తుంగభద్ర కాలువ వచ్చినయెడల బాధలుండవు. కావున రైతులు ఆ కాలువకు ఆందోళనగావించవలెను. ఇది కనిగిరి తాలూకావారికికూడా అవసరం కాబట్టి రేపు నిలబడబోయే అభ్యర్థులను పీటవిషయమై ఒత్తిడిచేయవలెను. —సందిరెడ్డి శేషయ్య.

※

## సర్వేపల్లి ఆహారం

బియ్యం యివ్వకుండా జొన్నలిస్తాను డి. యస్. ఓ.–ఎంత అధికార దుర్వినియోగమో యాచారా అంటాడు ఒక విలేకరి.

ప్రతిపక్షానికీ యిదే సమస్య. బియ్యానికి అలవాటుపడ్డ ప్రజలకు చాలినంత వరిధాన్యం తీరంలోనే పండవచ్చును. అందరికీ బియ్యం కావాలంటే యెక్కడనుండి తెచ్చిపెడతారయ్యా? కాలేకపుతుకలో గంజో ప్రభుత్వం సరఫరాచెయ్యగలదుగాని, అందరికీ ఒకేరకం కావాలంటే మనల్ని పుట్టించిన బ్రహ్మదేవుడినుంచికూడా కాదు. అందువల్ల ప్రతి ఒక్కరూ, ఏ ఆహారపదార్థమైనా తిని బ్రతికేందుకు అలవాటుపడాలి. యుద్ధసమయంలో, ఆ తర్వాతకూడా విదేశాలలో ప్రజలు అన్నిరకాల ఆహార పదార్థాలను అమృతంలాగా భుజించారు. వారిలో ప్రజాస్వామ్యధర్మం బాగుగా నాటుకపోయింది. ప్రభుత్వ బాధ్యతలను, సాధక బాధకాలను ప్రజలు గుర్తించి తదనుగుణంగా నడచుకుంటారు. ముఖ్యంగా బ్రిటన్‌లో ప్రభుత్వ వృత్తియ్యను ప్రతిపక్షాలు తలదాలుస్తారు. అందువల్లనే ఆదేశాలలో సమస్యలు ప్రజలమూలంగా క్లిష్టంగావు. కాని మనకింకా దౌర్భాగ్యం మనప్రజలంతా యింకా ప్రజాస్వామ్యానికి అలవాటుపడలేదు. అందువల్ల ప్రతిసమస్య క్లిష్టంగా కనబడడం జరుగుతున్నది. మనమూ మనధర్మాన్ని, బాధ్యతను గుర్తించి నడచుకున్నప్పుడు మన సమస్యలూ యింతభయంకరంగా కనిపించవు.

## ముంగమూరు స్టోరు

యదార్థం విచారించాము. ముందు ఆ విలేకరి పోయి అడిగినప్పుడు ఇవ్వకుండావుండినది నిజం. తర్వాత అప్పుడే మరొకసారి ఇచ్చినది యదార్థం. స్టోరు అధ్యక్షుడు చెప్పడంలో

## ప్రాణాపాయం! జాగ్రత!!

కరెంటు లైనుతాకి ఇద్దరు యువకుల దుర్మరణం

పడుగుపాడు ఫ్యాక్టరీ స్టేషన్‌నుండి గూడూరుకు లైను తీసుకపోబడివున్నది. ఇప్పుడు ఆ తీగలలో కరంటు ప్రవహిస్తున్నది. అది తెలియక అప్పుడప్పుడు ఆ తీగలు తాకడం, వెంటనే మరణించడం జరుగుచున్నది. 23 తేది మనుబోలు ప్రాంతంలో పాతిక సంవత్సరాల వ్యక్తి తీగలకు తాకి క్రిందపడి వెంటనే మరణించాడు. దామరమడుగు దగ్గరకూడా ఒక యువకుడు అట్లనే చనిపోయ్యాడు. అందువల్ల కరెంటు లైనుపోయే గ్రామాలవారు జాగ్రత్తవహించి, వాటిజోలికి పోకుండురుగాక!

అప్పుడే దగ్గర స్టాకు జర్పింది, కేటు నిక్షయంగాలేదని మొదటి వ్యక్తి చెప్పాడని, తరువాత వచ్చిన వ్యక్తి అర్జెంటవసరమని చెప్పగా పాత స్టాకునుండి అయిదు పలాలిచ్చాడని అంటాడు. కాని, ఏలాటి కపటంలేకపోయినా ఆ పాత స్టాకునుండే ఆ మొదటి వ్యక్తికి ఇచ్చియుంటే అసలు ప్రశ్నే వుదయిస్తుంది. ఇకమీదట అలాటివాటికి అవకాశంలేకుండా చేయడం బాగుంటుంది.

విలేకరులకొక గమనిక: గ్రామాలలో చాల అన్యాయాలు జరుగుతుంటవి. కాని వాటిలో బయటపడనవి కొన్ని, అసలు యదార్థం మరొకటిగా వుంటుంది. అందువల్ల యేవిషయమైనా సమగ్రంగా, లోతుగా విచారించి నిష్పాక్షికంగా వ్రాయడం అలవరచుకోవలెను. అందులో ప్రజాసంస్థల విషయంలో, వ్యక్తుల విషయంలో ఏదైనా ఆరోపణలు చేసేటప్పుడు రచ్చకెక్కడానికంటే, సాధ్యమయినంతవరకు లోలోపలనే వాటి నివారణకు కృషిచేయడం వుభయతా బాగుంటుంది. అలాంటివాటికి సాధ్యంగానప్పుడు విధిలేదనుకోండి!

## కోట వార్త

గ్రామంలో ప్లాటకొ హాపున్ అంటూ ప్రత్యేకంగాలేదని బహిరంగంగా కథింపడం జరుగుచున్నదని, పంచాయితీబోర్డు తాత్సారంగావున్నదని ఒక విలేకరి వ్రాస్తాడు. ఆరే విటో అధ్యక్షులవారు విచారిస్తారా?

## బుచ్చి సారాయి

19 తేది బుచ్చి పోలీసు అనుమానంతో మిట్టద్వార్ల రంగయ్య యిల్లు సోదాచేయగా 2¼ గాలన్ల సారాయి దొరికింది. రంగయ్యను అరెస్టుచేశారు.

22 తేది ఆన్నవాడలో కంచికట్టు రామయ్య ఇంట్లోకూడా సారాయి పట్టుకొని, అతనిని అరెస్టుచేశారు.

ఇందుకలవందుకేదవడానికి లేకుండావుంది యీ త్రాగుడు పదార్థాల పరిశ్రమ. పోలీసు నిష్పక్షంగా, కఠినంగా వ్యవహరిస్తేతప్ప దీనిని అణచలేరు. —సి. వి.

## వెంకనపాళెం కలరా

కలరా వ్యాపించింది. 21, 22 తేదులలో ఇద్దరు యువకులు స్త్రీలు, ఒక పురుషుడు మొత్తం ముగ్గురు మరణించారు. ప్రభుత్వం వెంటనే యీ విషయంలో తగిన చర్యలు గైకొనవలెను. —సి. వి.


విటా * అశోక

స్త్రీల పాలిటి వరప్రసాదిని

శ్వేతరక్తప్రదరము—బహిష్టుశూలలు—బహిష్టుబద్ధము—నడుమునొప్పి—నిద్రలేకుండుట బలహీనము మొదలగు గర్భాశయ వ్యాధుల పోగొట్టి టానిక్కుగా పనిచేయును

వెల సీసా రు 2—8—0 లు

పి. ఆర్. గోపాల్‌బ్రదర్సు—ట్రంకురోడ్డు – నెల్లూరు.

కాకర్ల

శాస్త్రాచార్యయ్యగారి

పక్షవాతనివారణడిపో

మా "భువనేశ్వరిగుళికలు" (రిజిష్టర్డు) పక్షవాతం, మదర్రివాతం, చచ్చు, తిమ్మిర్లను శ్వరలో గ్యారంటీగ కుదుర్చును. మా ఫోటో ట్రేడ్‌మార్కుగల ఔషధములనే వాడుడు. వ్యాధి వివరము తెలుపుడు - యింతకుమించినది ప్రపంచములో లేదు—

8 రోజులకు ఔషధము రు 7-0-0 లు ప్యాకింగ్‌పోస్టేజి వేరు.

"ఆయుర్వేదశేఖర" – "వైద్యవిశారద" "కవిరాజ్" కాకర్ల వెంకటప్పయ్య.

పక్షవాతచ్చినచిత్రం (రిజిష్టర్డు) ఆయుర్వేదప్రాక్టీసరు - 222 కాకర్ల సెల్లారు–వారిధి

# నైజాములో కమ్యూనిస్టు గూండ్రాయికి కాళ్లు ?

కమ్యూనిస్టులతో కాలక్షేపం చేయక, అభయ అస్త్రముతోనైనా అన్నీ ప్రభుత్వపరం చేసి, మరి మాట్లాడండి పోరాట విరమణవిషయం! సిప్రా పార్టీ కమ్యూనిస్టులో ఎవ్వరినీ తొలగించలేదు! అలాగే ఎ. కె. గుహన్. కిల్లోత్రిక్కగ యూనిటులు అపలే పాకదారి తెలంగాణాలోనైనా అయుధాలన్నింటినీ తప్పి వప్పగించండి! అప్పుడు ఆలోచించుటానికి వీలవుతుంది మా పార్టీపై నిషేధం తొలగించేవిషయం! అంతేగాని షరతులులేనే ప్రాతంత్ర్యాన్ని నిజత్వరేమకో కేవాన్ని, యెక్కమలో పాల్గొనిస్తారని ఆశించటం అసంభవము!

◆ ◆ ◆

ఈమధ్య రష్యాకు యాత్రవెళ్ళిన భారత ప్రతినిధివర్గం తిరిగివచ్చింది. యాత్రికులలో కమిశేపాపక్కట ద్వయం యూశ్. యున్. కృష్ణన్, టి. ఏ. మధురంలుగూడా వున్నారు. ఈ యాత్రికులు రష్యాఅంతా చెడతిరిగారట, అడ్డు ఆపు, యేమీలేకుండా! ఐతే యెక్కడా హద్దుమీరి వడవివట్లుమాత్రం కన్పించదు. సోవియట్ ప్రభుత్వం యేర్పాటుగావించిన టూర్ ప్రోగ్రాం ప్రకారం, వారు తీసుక వెళ్ళిన చోటికల్లా వెళ్ళివచ్చారు యథేచ్ఛగా!

మనకు యిలాంటి యాత్రలు, పర్యటనలు క్రొత్తగాదు ఆశ్చర్యపడటానికి. కేవలం పావుల తనిఖీకి బయలుదేరే ఆహారమంత్రి యాత్రలాగానే, యీయాత్రలుగూడా కండక్టు చేయబడ్డ యాత్రలే! ఆ క్రిందటి రోజుదాకా, పుచ్చిపోయిన దశాబ్దాల బియ్యం కాస్తే కేవలం పావుల బియ్యం, మంత్రిగారు వచ్చేవాడు మంచి మల్లె మొగ్గలలాంటి తెల్ల పిపాలీలుగా మారిపోయినట్లే; గవర్నరుగారు పర్యటనకొస్తుంటే, వారి దారు తిరగవలసిన రోడ్లన్నీ వారిరాకపుణ్యానైనా పరిశుభ్రమైనట్లు గానే, ప్రభుత్వం యేర్పాటుచేసే యేప్రోగ్రాములైనా, కృత్రిమంగానే వుంటాయి. ఇది ఒక్క మనదేశంలోనేగాదు, యే దేశంలోనూ యింతే, రష్యామాత్రం యీప్రాపంచిక ఆచారానికి భిన్న మెలాఅవుతుంది?

అందులో భూలోకస్వర్గమంతా రష్యాలోనే వుందని దేశదేశాలలో డప్పులు గింగురుమంటున్న కాలంలో విదేశీయాత్రికులు వచ్చినపుడు ఆమాత్రమైన స్టేజి మ్యానేజిమెంటు లేకపోతే, రష్యాగతి యేమిగాను? అసలు. ప్రపంచములో పెరిగిపోతూన్న రష్యన్ వ్యతిరేక ప్రచారాన్ని యెదుర్కొనేందుకేగా యీయాత్రలంటూ యేర్పాటుచేసింది?

ఐతే యాత్రికులను యెంచుకోవటంలోనే వుంది తెలివంతా! 'టూరిమక్ బాలు, ఆటం బాంబు పోడాకే' అన్న కృష్ణన్, ఇంటిల్లపాదీ యిరగ్గింజండా యెగరేసి మరీయాత్ర ఆహ్వానకవి వల్లత్తోల్, మాదిరమ్మంటే కాల్చివచ్చే కరం జీయాలు. వీళ్ళేనా యాత్రికులు? ఇంతకన్నా యెవ్వరూ దొరకలా యీ యాత్రోత్సవాలకు? అవును మరియెవరు దొరుకుతారు? తాళానికి తగిన పాటపాడేవారు లేకపోతే, శృతి కలవక, కచ్చేరి అంతా రసాభాస్ గాదూమరి?

యెంత యేరికోరి యాత్రికులను పిల్చుకున్నా, 'యెవరు నోమ్మ బరువుకేట' అన్నట్లు, వాస్తుకు మానసపుత్రులుగాని యాత్రికులైనందున, వంతపాటలో యెక్కడో ఒకచోట శృతి కలవకపోవటం అసంభవంగాక పోవచ్చు. ఆ అపశృతిలోనుంచే అసలు సంగతి బయటపడుతుంది! అదే కృష్ణన్ అనుభవం.

ఇక యెంతమాత్రం రష్యాలో యినుపతెరలేదని చెప్పినా వెళ్లరు! నిజం బయటపడిపోయింది!

కొంతకాలం కొందరిని తప్పుడు ప్రచారంతో మోసం చేయవచ్చు, కానీ యెల్లకాలం యెల్లరను కల్లబొల్లి కబుర్లతో కళ్లకు గంతలు కట్టియుంచగలరా?

రష్యాలో జరిగిన ఓక పత్రికా సభలో "గాంధీయిజం, కమ్యూనిజమూ రెండు ఒకటే. ఆశయాలు, ఆదర్శాలలో ఆ రెంటికీ భేదా లేదు, అనుసరించే మార్గాలు, విధానాలలో మాత్రమే మార్పు" అని కృష్ణన్ వుపన్యసించా

> **ఇష్టాగోష్ఠి**
>
> ★
>
> (2-వ పేజీ తరవ)

డట! ఆ మాటలు రష్యన్ భాషలోకి అనువదించి రష్యన్ పౌరులకు వినిపించలేదట!

కమ్యూనిజం అని చలామణి అవుతోన్న 'స్టాలిన్ వేదాంతం, తప్పు, మరొక సిద్ధాంతం సోవియట్ పౌరుల చెవికి సోకకూడదన్న మాట!

వెనకటి కాలంలో, వేదం కేవలం, జన్మతః బ్రాహ్మణులైనవారికి తప్ప మరెవ్వరికి వినిపించరాదని శాసించి, బ్రాహ్మణేతరుని చెవులో సీసం కరగించిపోసిన మాట నిజమోగాదోగానీ, యీనాడు అలాంటిది యీ రూపంలో కళ్ళారా చూచాం రష్యాలో!

స్టాలిన్ కమ్యూనిజం కన్నా, మరే యితర రష్యన్ పౌరులు వినకూడదు; అనకూడదు, కనకూడదు అనేగదా యీ ఉదంతం చాటేది? అంతకన్నా వేరే యినుపతెర యింకెక్కడి నుంచి వస్తుంది?

ఇక రష్యాలో యినుపతెర లేదు అనేవారు యెవరైనా ఉన్నారు అంటే వారిది ఒకటే ఓక పిడివాదం అయివుండాలి. రష్యా నాటకశాలలన్నీ చూచినా, ఆ దేశమంతా గాలించి వెదికినా, యెక్కడా యినుమతో తయారుచేసి, వేలాడగట్టబడిన యినుపతెర అంటూ కాన్పించలేదు అనేదే వారి వాదమై వుండాల అంతే గాని, అన్యభావాలు ప్రవేశించటానికి వీలులేనట్లే, భావ ప్రచార నిరోధమును మానసిక యినుపతెరలేదని మాత్రం వారనలేరుగదా?

◆ ◆ ◆

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినతర్వాత కూడా — గుడ్డలకు కరవైందని, అయినవారు, కానివారుగూడ ఊరకే విమర్శించటం పరిపాటైపోయింది! బియ్యం లేనిదే అన్నం యెలా వండలేమో, అలానే ప్రత్తిలేనిదే గుడ్డలు తయారుగావుగదా?

యుద్ధానికి పూర్వం 1937–38 లో ప్రపంచములో 9 కోట్ల 28 లక్షల యకరాలలో ప్రత్తి పంటవేయగా, 390 లక్షల బేళ్ల ప్రత్తి వుత్పత్తి అయింది. ప్రత్తి వుత్పత్తి అంతగావున్న ఆరోజులలోనే ప్రపంచానికి కావలసినంత గుడ్డ వుత్పత్తి కాలేదు. అప్పటికీ యిప్పటికీ జనసంఖ్య కాస్తో కూస్తో తక్కువగాకుండా పెరిగింది. కాని ఉత్పత్తి పెరగకపోగా తగ్గింది. 1950 - 51 లో 6 కోట్ల 67 లక్షల యకరాలలోనే ప్రత్తిపంట వేశారు. 1951 - 52 లో 8 కోట్ల 20 లక్షల యకరాలలో మాత్రమే ప్రత్తి వేశారు. ఈ సంవత్సరం 353 లక్షల బేళ్ల ప్రత్తి అవుతుందని అంచనా వేయబడింది. ప్రపంచ ఉత్పత్తి 500 లక్షల బేళ్లయినా కానిదే, యుద్ధానికి పూర్వపు పరిస్థితికైనా రాలేము ప్రపంచం! ఈ వుత్పత్తి పెరగనంతకాలము, వస్త్ర సమస్య అపరిష్కృతంగానే వుంటుంది. దానికి కాంగ్రెస్‌ను నిందిస్తే ప్రయోజనమేమి? పెట్టుబడిలో ఎదురవున్న యీ వస్త్రాలోపాన్ని, యీ పరిస్థితిలో యెవ్వరూ తీర్చలేరు! ప్రత్తి వుత్పత్తి పెరగాలి. నేత పరిశ్రమ వృద్ధిపొందాలి, అప్పుడు అందరకూ ఒంటినిండా గుడ్డలు రావాలి. అంతేగానీ, మలబార్ గోపాలన్ ఆశించినట్లు మార్క్సు మంత్రాలకే వస్త్రాలు పుట్టవు! ఒకవంక వుత్పత్తి నిరోధక సమ్మెలు చేయిస్తూ, గ్రామీణ రైతాంగ జీవనాన్ని ఛిన్నాభిన్నం చేస్తూ, గ్రామసీమలలో శాంతి, భద్రతలకు తావు లేకుండా చేసివేస్తూ, ప్రపంచాన్ని, ప్రపంచం మాటటుంచి యీ దేశాన్ని కూడు—గుడ్డలకు మాడుస్తూ, కాంగ్రెస్‌మీదపడి యేడ్వటం ఆడలేని కమ్యూనిస్టు ఆటకు తెలికే తగునుగానీ, విమర్శపరిజ్ఞానంగలవారెవ్వరికీ గిట్టదు!




డోంగ్రేగారి

బాలామృతము

బలహీనమైన బిడ్డలకు పుష్టియున్ను బలమున్ను ఆరోగ్యము నిచ్చును.

అందాన్ని—ఆనందాన్ని రెంటినీయివ్వగలరు



గుండాల వెంకటసుబ్బారెడ్డి & సన్సు

నగలవర్తకులు

చిన్నబజారు — నెల్లూరు

కుష్ఠు — బొల్లి

వగైరా మేహవ్యాధు — సెగ — సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స

ఉచితం.

జి. వి. రెడ్డి & కో., [రిజిష్టర్డు]

"ధన్వంతరీ నిలయము"

గోపాలపురం :: కొత్తపేట.

జమీన్‌రైతు

సం||రం చందా 10—0—0

అర్ధసంవత్సరచందా 5—0—0

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.)

పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును.

డాక్టర్ పిళ్ళా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్సు

11. దక్షిణమాడవీధి — మైలాపూరు — మదరాసు.

కుంభకోణము బ్రాంచి: 7, పారంగపాణికోవిల — కొత్తవీధి.

తిరుచునాపల్లి బ్రాంచి: 15, ... — ... P O

— అన్ని మందులషాపులలోను దొరుకును

శాస్త్రీయమైన

భృంగామలక తైలం



కల్యాణాశ్రమము

నెల్లూరు

# 'కాళోజీ మనం ఎక్కడుంటేనేం?'

## జగయ్యపేటను కాళేశ్వరరావుకు ఖాయంచేస్తా పండిట్ నెహ్రూ సాంత్వవచనము

విజయవాడలో చిట్టికే ము దర్శి శేశా రు. (ఇది పీ.జా.పార్టీ డాక్టరు చలసాని రామారావుగారికి మంచి అవకాశం అంటారు. కమ్యూనిస్టు పోలగాని అయ్యేశ్వరరావుగారు కాశీపోతటం తప్ప తోచదు. ఆయన మళ్ళీ తన కమ్యూ నిస్టు తరఫున పోటీ చేస్తారు. అలీబీగ్ ఇప్పుడేం చేస్తారో! మిగతా పార్టీలు వున్నాయి. సోషలిస్టు, రామరాజ్య పరిషత్తు వాళ్ళుకూడా నిలబడతామన్నారు. ఐతే వాళ్లు డిపాజిట్లు దక్కించుకోగలరా అని సంశయం! చెప్పుకోదగ్గ పోటీ అల్లా కాంగ్రెస్-ప్రజాపార్టీ - కమ్యూనిస్టులమధ్యనే.

మొన్న ఢిల్లీలో నెహ్రూజీ కాళోజీనిచూచి "కాళోజీ, మనందుక్కడ నిలబడితే గెలవం"? అని అడిగి, నందిగామనియోజకవర్గంలోనే నిలబెట్టమన్నారట. మరనాల రక్తం మధ్యనున్న ఆ నియోజకవర్గంలో కమ్యూనిస్టులతో దీటయిన పోటీ తగులుతుంది. మధ్యే రంగా పార్టీ అడుసుమిల్లి సూర్యనారాయణ నిలబడతాడు. సోషలిస్టు పెట్టినూడా తెస్తరట.

కొండూరు రామారావుపోటీ నిశ్చయం. పోతే ప్రజాపార్టీకి పెంట్రాపాటి మద్దతు ఇస్తారట. వితరాలు ఇంకా రావాలి. ఎలాగైనా కాంగ్రెసుకు జగ్గయ్యపేట కాళేశ్వరరావు పద్ధతిలో వుంటే వారికి ఏమైతేనేం?

× + +

మిగిలింది నూజివీడు - వుయ్యూరు జమీందారుగారు విద్యార్థికుడుకాదని నూకల రాఘ

### కృష్ణ ఎలక్షన్ కబుర్లు

వయ్యాగారు శక్తిలలో అవలేదట! ఏమైనా శ్రీమతే శాసనసభ్యత్వానికి నూకలర్లు నిండేరు. ఏ ఎలమర్రికో "కి" యిస్తే సేతప్ప, నూజివీడు గెలుపు కష్టము.

÷ × +

బందరులో రమణయ్యనాయుడుని మార్పించటంతో కొండాలి ఆంజనేయులు కృషి ఫలించింది. అసలు కాంగ్రెసు అచ్యుత రామయ్యకు సెలక్షనతో రమణయ్యనాయుడు మళ్లీ, విశ్వరూప విజృంభణ చూపుతాడానికేది ఆలోచన.

### ఊసుపోక

4-వ పేజీ కొరవ

కాంగ్రెసువారు ఘటశ్రాద్ధంపెట్టి ప్రజాపార్టీ నాయకులు కొత్త గుడిసె కట్టుకున్నారు.

ఆంధ్రలో ఈగుడిసె రెండు నిట్రాళ్ల గుడిసెగా బైలుదేరింది. బలంగానే వుంటుందనుకున్నాం. కాని, ఈరెండు నిట్రాళ్ల గుడిసె ఇట్టేకూలిపోయింది– కూలిన గుడిసెను ఒంటి నిట్రాటిపాకలాగ ప్రకాశం పంతులు తిరిగి కూర్చుకుంటూవుంటే, కృషీకారలోక్‌పార్టీ పేరుతో రంగాజీ ధాన్యాన్ని చెరగడం ప్రారంభించారు.

ఘటశ్రాద్ధం పెట్టడంచేత నవ్వాలే కాని, అవిద్య పట్టుబడిన తరువాత తిరిగి తిరిగి ఘటశ్రాద్ధం పెట్టించ బుద్ధి పుడుతూనే వుంటుంది.

కాంగ్రెసువారు ఘటశ్రాద్ధంపెట్టడంతో ప్రకాశం పంతులు తోడుగావుండిన రంగాజీ, తిరిగి, ప్రకాశంపంతుల పార్టీకి ఘటశ్రాద్ధంపెట్టడానికి మొహమాటపడలేదు. ఇప్పుడు ప్రకాశం పంతులుకూడా ఇన్నాళ్ళనుండి వున్న అనుమానాల నివృత్తిచేసి వంద బ్రద్దలుకొట్టేశారు-ఘటశ్రాద్ధకర్మ ఇరువైపులాకూడా పూర్తిగాయిపోయింది. శుభం.

* * *

ప్రజాపార్టీ గుడిసెలో ఎన్నిక రాబోయే జ్వరం ఇన్నాళ్ళనుండి ఇలాలాగ కతకతలాడుతూ వచ్చింది కనుకనే ప్రజాపార్టీ వ్యవహారాలు అయోమయంగా వుండినవి–

ఇప్పుడు ఆ లోపలి జ్వరం బైలుపడిపోయిందికనుక దానికి ఒక పేరుపెట్టి పెట్టుకోవడానికి మనకు అవకాశం చిక్కింది.

ప్రకాశంపంతులు ప్రజాపార్టీకి "కృషికార్ మజ్దూర్ ప్రజాపార్టీ" అనే పేరు రంగాజీ పార్టీకి (ఆంధ్రలో) రైతుకూలీ ప్రజాపార్టీ అనే పేరును మనం అచ్చంగా పెట్టుకోవచ్చు.

రంగాగారికి 'కూలీ' పదం అవసరంగా వుండినప్పు ఈ రెండుపార్టీలకేర్లకూ అంత అంతరంలేదు.

ప్రకాశం పంతులు వంద బద్దలుకొట్టి ప్రకటించడంవల్లనైతేనేమి, రంగాజీ, ఘటశ్రాద్ధం పెట్టడంవల్లనైతేనేమి మనకు మరో రెండు పార్టీలు అమిరాయి. ఆ రెండింటికి మరో రెండు కొత్తపేర్లు పెట్టుకోవడానికి అవకాశం కలిగింది.

ఘటశ్రాద్ధం పెట్టినందువల్ల ఈపార్టీలు క్షీణిస్తాయో, లేక వృద్ధిచెందుతాయో, ఆ మాట మనకెందుకు కాని,–

అసలు అవి వున్నా, పోయినా, మనకు పేరుపెట్టుకొనే అవకాశం కలిగింది. అది

## ఢిల్లీ మార్పు పర్యవసానంగా కృష్ణ ఎలక్షన్ వాతావరణం

ఉంకిపాడులో మండవ వెంకటరత్నాన్ని తీసి, ఈడ్పుగంటి రత్నమాంబను పార్లమెంటరీ బోర్డు పెట్టడంతో ఆ నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి బలపడినట్లేచెప్పాలి. ఇక ఎవరు ఎవరు నిలుస్తారు? సోషలిస్టు గుత్తా రామారావు నిలబడతాడు. రంగాగారి ప్రజాపార్టీ ఈడ్పుగంటి బాలవీరరాఘవయ్యను ముగ్గురిలోనికి దింపాలంటారు. కాంగ్రెసులోనే వుండి, "క్రమశిక్షణ"తో తమ రాష్ట్రంవచ్చిన వారిని బలపర్చాలని వారి ఆలోచనట. లేకుంటే! ఆ్యాంకి వ్యవహారాలు తారుమారు కావచ్చు! ప్రకాశంగారి ప్రజాపార్టీ "సాహసవంతుడు, సత్యవ్రతుడు" అయిన అభ్యర్థికోసం పాతాళభైరవిలోవలె దుర్భిణిచేసిచూస్తున్నారట!

+ + +

కంచికచర్లలో కాకాని పై రంగాపార్టీ పెదర్ల వెంకటసుబ్బయ్యనాయుడుట. కాకానిని గాంగ్రెసు రికార్డులోకూడా మించివుండాలంటే పెదర్ల కరణమైనా "పెదర్ల"వచ్చినా కాకాని గెలుపులో సంశయంలేదంటారు కాంగ్రెసువారు. సోషలిస్టు కేటండ్లగూడ వుంటారట. ఈ బహుముఖపోరాటంద్వారా కూడా వాతావరణం కాంగ్రెసుకు అనుకూలంగా మారుతోంది!

+ + ÷

తిరువూరులో పేట బాపయ్యగారికి రెండురుగా ప్రజాపార్టీ (కె. యమ్. పి.), కమ్యూనిస్టుల ఒద్దకు నిశ్చయం. ఈడిగ్రికై కమ్యూనిస్టు

కాని డాక్టర్ పట్టాభిగారి సలహా యేమి కానున్నదో? సైటుకొన్నాళ్ళు సభ్యత్వం ఆశవుండిగా యింకా?

ఆయన సహాయ సహకారాలు లేనపోతే కైకలూరు దివితాలూకాలలో కాంగ్రెసుకు గట్టి దెబ్బ.

+ + +

కైకలూరులో అడుసుమిల్లికి పర్వతనేని బసవశంకరం, గుడిపాటి సూర్యనారాయణ గార్ల పోటీ వుంటుందట. అంతా పెద్దవులల పోటీ. అంతా మావాళ్ళేనంటుంది రంగాపార్టీ.

+ + +

గుడివాడ సీతామహాలక్ష్మక్కయ్య తప్పలేదు. హరిజన తాతయ్యమాత్రం మారేరు. మరి ఒక్క కమ్యూనిస్టు పోటీయే అయితే కాంగ్రెసుకు గెలుపు. అడుసుమిల్లి గోపాలకృష్ణయ్య, పర్వతనేని వెంకటరత్నం, పాత అడుసుమిల్లి, లింగంపార్టీల వృద్ధబలిబూకాలు పోటీచేస్తారట

+ + +

దివిలో నల్లపల్లి రామావారు పోటీతప్పలేదు. బ్రహ్మయ్యగారికి స్వర్గానికి వెళ్ళినా సరికి పోరు తప్పనట్లు. పోటీలో కమ్యూనిస్టు కూడా వుంటాడు మరి త్రాసు ఎటు బరుగుతుందో.

—

చాలు ఆశే పరిశీలు!!

"పేరులో ఏముందిరన్నా?" అంటారు కాని, "పేరులోనేవుంది పెన్నిధి" అని మాక్కోలకం మంచిదేమో!!!

—

### ప్రకటన

※

నెల్లూరు సంతపేట కాపుస్తున్నాలు శిరాకం అదెమ్మ (పు:వ) లక్షిందేవమ్మ తెలుపదమేమనగా:-

నావల్ల దాట్ల సుబ్బరామయ్య అను వారిని వారించుకొనివుండు కిస్టప్పి జనరల్ పవర్ అఫ్ అటర్నిని పేరు రద్దుచేసి అతనికి నోటీసున్నాయిచ్చియున్నాను. నా పేరంటుగా అతను ఋణపుఏ చర్యలున్నా నన్ను బద్ధపరచవని ఇందుమూలకముగా యావన్మందికి తెలుపదమైనది. మరిన్ని నెల్లూరు సబ్ కోర్టు గూడలు తపసీల 181 / 1951 వను నా వసైరాలవల్ల అతను మోసపూరితంగా వారించుకొనియున్న సెటిల్‌మెంటునావ చెప్పలను దస్తావేజు రద్దుకున్నా దావాచేసియున్నాను.

—శిరాకం అదెమ్మ (పురవ) లక్షిందేవమ్మ.

### కొవ్వూరు డి॥ ము॥ కోర్టులో

O. S. 611 of 1950 E. P. 272 of 1951

పసల వెంకమ్మగారు ... —వాది.

దుగ్గిరాల వీరన్నవగైరాలు —ప్రతివాదులు.

యీ సెటరు డిక్రీబాకీగాను జప్తుకాబడిన 2-వ ప్రతివాదియొక్క యన్నవూరం గ్రామంలోని భూములు పైకోర్టువారిఎదుట 6-11-51 తేది పగలు 11 గం॥ లగాయతు వేలం కాబడును.

—సి హెచ్. ఎల్. వి. రమణరావు. డి॥ హా॥ అడ్వకేట్.

### కావలి డి॥ ము॥ కోర్టులో

స్మాలు నె 413 / 1951 రు.

కప్పూరు హాపానాయుడు - సాకిన - దామవరం - కొవ్వూరుతాలూకా —వాది.

కాకర్ల సోమరు – సాకిన – లింగసముద్రం, కొవ్వూరుతాలూకా ... —ప్రతివాది.

పై 1, 2 ర్ల ప్రామిసరినోట్లమొబలగు రు 229-15-3 లకు దావాచేసి యున్నాడు. నోటీసుకుగాను 26-11-1951 తేదికి వాయిదావేసియున్నారు. వాయిదారోజు పగలు 10 గం॥కు ప్రతివాది కోర్టుహాజరై ఆక్షేపణలు తెల్పుకొనియెడల కోర్టువారువిచారించి తీర్మానముచేయబడును.

—యం. వెంకటనారాయణయ్య-ప్లీడరు.


నమ్మకమయిన నగలవర్తకులు

**గుండాల పేరారెడ్డి**

చిన్నబజారు - నెల్లూరు.

మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. తేలివి ఆర్డరుయిస్తే వెంటనేచేసి యివ్వబడును

ఆంధ్ర దంత వైద్యశాల

35, జొన్నలగడ్డవారివీధి

నెల్లూరు.

※

దంత చికిత్సకు

పండ్లు కట్టుకొనుటకు

కె. మోహనరావును

కలుసుకొనుడు


Edited, Printed and Published by N. Sree Ramamurthy, at the Zamin Ryot Power Press 170 Thipparajuvari St., Nellore.